# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*


పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు



MERRY CHRISTMAS TO OUR READERS

Address Correction Requested

December 1995

# తెలుగు జ్యోతి

సంపుటి:12 డిసెంబరు 1995 సంచిక:12

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

నీమీద మనసాయెనే..

టి. సాయికృష్ణ

Hyderabad, AP

## మామాట

ఈపత్రిక మీకు చేరేనాటికి 1996 నూతన సంవత్సరం మొదలయిఉంటుంది. మీకందరకూ మా హార్దిక నూతన వత్సర శుభాకాంక్షలు. నవంబరు 19 న విశాఖపట్టణంలో జరిగిన రాజాలక్ష్మి ఫౌండేషన్ బహుమతిప్రధాన కార్యక్రమ వివరాలు మరోసారి.

ఈ మధ్యనే జరిగిన ఒక సంఘటన ఆలోచనలను రేకెత్తించింది. సంవత్సరన్నర క్రిందట ఆంధ్రదేశము వెళ్ళి సకల లాంఛనాలతో, వైదికపూర్వంగా వివాహము చేసుకున్న యువకుడితో సంసారం సాగించుటకు మూడునెలల క్రిందట వధువు వచ్చేసింది. అయితే వచ్చినరోజు నుండి ఆ యువకుడు తమ వ్యక్తిత్వాలు భిన్నంగా ఉన్నాయని, వారం రోజులలో చేసుకున్న పెళ్ళి కాబట్టి అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవడానికి సమయము చాలలేదని, కాబట్టి కలిసి సంసారం చేయలేము కాబట్టి విడాకులు తీసుకోవాలని పట్టుబట్టగా ఆ వధువు ఆత్మహత్యా ప్రయత్నానికి కూడా దారితీసింది. ఇటువంటి సంఘటనలు చాలా ఎక్కువగానే జరుగుతున్నాయని వింటున్నాము. ఈ దేశపు వివాహపురీతులు మనవారికి కూడా బాగా అలవాటవుతున్నాయని తెలుస్తున్నది. ఇక్కడి వారికి ఇది అలవాటయి, మగవారికి, ఆడవారికి తమ తమ దారులలో వెళ్ళినా వారు మళ్ళీ వివాహాల వుతున్నాయి. మన వాళ్ళకలాకాదుగా! విడాకులు తీసుకున్న మగవారు వెంటనే మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నారు. కానీ ఆడవారికి మాత్రం మళ్లీ పెళ్ళి కావడం చాలా కష్టసాధ్యమవుతున్నది. ఈ సాంఘికజాఢ్యాన్ని ఎలా వదిలించాలో అందరూ కలిసి ఆలోచిస్తే బాగుంటుంది. 19 వ పేజీలోని ప్రశ్నలు చాలా వరకు అందరూ అడుగుతున్నవే. మీ జవాబులు కావాలి. ముఖ్యంగా క్రొత్తగా పెళ్ళయిన వాళ్ళ దగ్గరనుండి. ఇక్కడి పెళ్ళీడు పిల్లలున్నారని చెప్పినప్పుడు వాళ్ళను గురించి వాకబు చేయమంటారు. ఇక్కడి పరిస్థితులప్రకారం ఎవరి రీతులు, పోసాలు వాళ్ళవి. ఇతరులు అందులో జోక్యం కలిగించుకోరు. కలిగించుకున్నా అసలైన విషయాలు తెలుసుకోవడం సాధ్యం కాని విషయం. మరి పైచెప్పిన సంఘటన రాకుండా నివారించాలంటే మనం ఏమన్నా ప్రయత్నం చేయగలమా? ఆలోచించి జ్యోతిముఖంగా తెలియజేయండి.ఇట్లు, తమ నేస్తం...................కి.ర.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. మామాట................... | 2 |
| 2. From the President......... | 3 |
| 3. నృత్యపోటీ ఫలితాలు..... | 3 |
| 4. దీపావళి పండుగ-సింహావలోకనము... | 5 |
| 5. 20 Questions....Bharati Kalasapudi..... | 7 |
| 6.. హాట్‌న్యూస్....బహుమతి కథ...రామచంద్రరావు.. | 9-11 |
| 7. ఆనాటి తెలుగునాడు...గవరసాన సత్యనారాయణ... | 12,13 |
| 8. సఖి ...జాషువాగేయాలు..అనువాదం..జి.వి.జి.. | 14,15 |
| 9. Syllables of Sky..Review..Veluri V. Rao..... | 16 |
| 10. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 17 |
| 11.. Viswanatha Sathyanarayana..G. Gurunadham | 18 |
| 12. Some questions by youth....... | 19 |
| 13. మెఱపులు.....వేమూరి వేంకట రామనాధం | 20,21 |
| 14. నేటిలోకం.....గేయం...దివాకర్ పేరి..... | .21 |
| 15. పాటలేనికోయిల..గేయం..రామభద్ర డొక్క.... | 21 |
| 16. రజతోత్సవం..సమీక్ష...వేమూరి | 23 |
| 17. వెన్నులో పోటు..కథ..వేమూరి వేంకటేశ్వరరావు.... | 24-27 |
| 18. ఆంధ్రామిర్చి..వ్యాసం.. | 28 |
| 19. ఎందు వెదకుదురా...పాట...మంత్రవాది శ్రీరామమూర్తి..28 | |
| 20. Bleeding Heart..Poem..Bulusu Lakshman.... | 28 |
| 21. కృష్ణ.రజని...వ్యాసం...దూసి ధర్మారావు.... | 29-31 |
| 22. సమస్యాపూరణం..... | 31 |
| 23. తొలకరి..గేయం...రామభద్ర డొక్క... | 31 |
| 24. వాణిశ్రీ కవితలు..వాణిశ్రీ.. | 32 |
| 25. ప్రేమహస్తాలు...గేయం...సునీత... | 32 |
| 26.. Matrimonials..... | 32 |
| 27. జగజ్జనని..దీపభామిని......రఘునాధాచార్యులు... | 33. |
| 28. సంతోషపు సవ్వడి...గేయం...రమ్య....... | 33 |
| 29. నిశ్శబ్దంలో శబ్దం...గేయం.. వేదర్శన్ రాజ్ | 33 |
| 30. Application Form... | 34 |
| 31.. Answers to 20 Questions..... | 33 |



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

FROM THE PRESIDENT: DECEMBER 1995

Dear Members & Guests:

The term of the current Board of Trustees will be coming to an end at the end of this month. The Nominations Committee will be announcing the names of the new Board in the coming issue of Telugu Jyothi.

My sincere thanks and appreciation to all the trustees who worked very hard and have given their valuable time for the association. I have had the greatest pleasure in serving as Treasurer in 1992-93 and as President in 1994-95. My gratitude to my wife, Shanthi, and my family for helping me during the past four years. We have had the good fortune of meeting many of our members and guests, both in USA and oversees, whose friendship we cherish. I would also like to thank the past presidents and trustees for their valuable help and guidance and to all the volunteers who assisted me.

I would like to thank the following volunteers who prepared the food for the Deepavali Program: Prabha Raghunath, Bharati Bhavaraju, Sudha Devulapalli, Ashwini Rao, Savithri Jonnada, Durga Devarkonda, Parvathi Ponnaluri, Vasundhara Kalasapudi, Gowri Manikonda, Durga Tatikola, Lakshmi Massand, Shanthi Srikonda, Jyothi Rao, Nirmala Kocherlakota, Lakshmi Bandaru and Tulasi Rapoor. Everyone at the function enjoyed the delicious home-made food.

Our thanks to the following donors whose contributions helped us defray the costs of the Deepavali Program: Bethanapalli Bose, Ram Kolluri, Kidambi Raghunath, K.V.Rao, Tulasi Rapoor, Janani Krishna, Gutti Rao, Pacific Contracts, Shanthi Travel and C.S.Sastry. We urge others to come forward and donate any amount for the future programs.

Satyam Srikonda President

---

కథలు రాసే శాస్త్రిగారిని ప్రేక్షకుల్లో చూసిన సభానిర్వాహకుడు,"శాస్త్రిగారు మనమధ్యలోనే వున్నారు. ఇప్పుడు శాస్త్రిగారు మనతోనాలుగు ముక్కలు మాట్లాడుతారు," అని ఎనౌన్స్ చేశాడు ఆనందంగా. శాస్త్రిగారు స్టేజిమీదకు వెళ్ళి, కుడిచేత్తో మౌత్‌పీస్ పట్టుకొని ఎడంచేత్తో రిస్టువాచీ చూసుకుంటూ నిముషం మౌనంగా ఉండిపోయారు. శాస్త్రిగారు ఏమిమాట్లాడుతారో విందాం అని జనం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అప్పుడు శాస్త్రిగారు గొంతువిప్పారు. "మౌనం గ్రంథాలు మాట్లాడుతుంది. నమస్కారం" అంటూ స్టేజి దిగిపోయారు.

–బి. బోస్, Fairlawn, NJ

**Results of the Kuchipudi Dance Competitions coducted by Telugu Fine Arts Society on November 5,1995 at New Brunswick High School, New Brunswick, New Jersey:**

*First Prize:* CHITRA KALYANADURG, *Dasaavataram.* 8th gr. Bannerley Middle School, Silver Spring, MD. Guru: Anuradha Nehru, Parents: Avanija & Sivaram.

*Second Prize:* ANUPAMA PILLAMARRI, *Naraayaneeyam.* 12th gr. Bel Air High School, Bel Air, MD. Guru: Anuradha Nehru, Parents: Lalitha & Ramakrishna .

*Third Prize:* SRINIVAS PRASAD GUTTI, *Dasaavataram.* 9th gr. Valley School of Ligonier, Pittsburgh, PA. Guru: Vempati Chinna Satyam & Kamala Reddy. Parents: Parvati & Varaprasada Rao.

*Consolation Prizes:*

AMRITA LAHIRI, *Gajavadana.* 10th gr. National Cathedral School, Washington D.C. Guru: Anuradha Nehru. Parents: Rita & Ashok.

HARIKA CHATLAPALLI, *Tarangam.* 4th gr. Lutheran Emanuel School, Danbury, CT. Guru: Kanta Chatlapalli. Parents: Kanta & Rama Rao.

KARUNYA MANIKONDA, *Chakkani Thalliki.* 10th gr. West Windsor - Plainsboro High School, Plainsboro, NJ. Guru: Umabharati. Parents: Mangala Gowri & Murali.

LAKSHMI REDDY, *Koluvaithivaa.* 9th gr. Wooding High School, Rockville, MD. Guru: Anuradha Nehru. Parents: Jayashree & Prasad.

MADHU PARTHASARATHY, *Ramayana Sabdam* 7th gr. Garden School, Queens, NY. Guru: Sadhana Paranje. Parents: Vanaja & Parthasarathy.

MADHUMITA LAHIRI, *Brindavana Nilaye*, 8th gr. National Cathedral School, Washington D.C. Guru: Anuradha Nehru. Parents: Ashok & Rita.

SHALINI SRIRAM, *Manduka Sabdam*, 9th gr. Convent of the Sacred Heart, Greenwich, CT. Guru: Kanta Chatlapalli. Parents: Ramani & Ravi.

SMITHA VISWANATHAN, *Ganapati Kowthvam.* 9th Gr. Watkins Mills High School, Gaithersburg, MD. Guru: Anuradha Nehru. Parents: Mohan and Mary.

SHARMILI NULI, *Sivasthuthi.* 3rd gr. St. Fildela School, Queens, NY. Guru: Sadhana Paranje. Parents: Kumari & Balakrishna.

Judges: DR.P.S.R. APPA RAO: Well known literary giant, Author of Natya Sastra. MS. SATYA PRADEEP: Classical Bharatanatyam & Kuchipudi Dancer. Runs "Nritya Sagaram" dance school in Long Island. MS. SUNANDA GANDHAM: Kuchipudi Dancer from Vijayawada, A.P. Teaches dance in Philadelphia area.



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# దీపావళి పండుగ కార్యక్రమ వివరాలు

- పార్వతి పొన్నలూరి, North Plainfield, NJ

ఒక చిన్ని వెలుగు
ఊరికంతా వెలుగు
వాడకంతా వెలుగు
విశ్వమంతా వెలుగు

ఆ వెలుగుల వల్లరి దీపావళి పండుగ సంరంభాలు తెలుగు కళా స్ఫుతి ఆధ్వర్యంలో న్యూజెర్సీలోని న్యూబ్రన్స్‌విక్ హైస్కూల్లో నవంబరు 5వ తేదీన కన్నుల పండుగగ వీనులవిందుగ జరిగాయి. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ చేసుకుంటున్నాము. కానీ ఈసారి ఈ పండుగవేడుకలలోని ప్రత్యేకత కూచిపూడి నృత్యకళాపోటీలు. వివిధ ప్రాంతాలనుండి బాలబాలికలు పన్నెండుమంది ఈ పోటీలలో పాల్గొన్నారు. ఉదయం పదకొండుగంటలకు ప్రారంభమై సాయంత్రంవరకు జరిగిన కార్యక్రమ వివరాలను ఇక్కడ పొందుపరుస్తున్నాము.

కార్యక్రమసంధాతలు శ్రీ కిడాంబి రఘునాథ్, శ్రీమతి పొన్నలూరి పార్వతి.

"దీపావళి పండుగ వేడుకలలో పాలుపంచుకోవాలని విచ్చేసిన మీకందరికీ తెలుగు కళాసమితి నమస్సుమాంజలిని సమర్పిస్తున్నది. దివ్వెలహారతులతో సవిసయంగ సాదరంగ ఆహ్వానిస్తున్నది" అంటూ సభాసదులను శ్రీమతి పార్వతి ఆహ్వానించారు. "భారతదేశము ప్రపంచ నాట్యకళకు అందించిన అపురూప నిధి అభినయకళ. తెలుగుప్రాంతమందే పుట్టి ప్రసిద్ధిచెందిన నృత్యసంప్రదాయము కూచిపూడి" అంటూ శ్రీ రఘునాథ్ కూచిపూడి ప్రశస్తిని తెలియజేసారు. శ్రీమతి రమ ప్రార్థనతో కార్యక్రమం మొదలయింది. తెలుగు కళాసమితి యువజన ట్రస్టీ శ్రీమతి లక్ష్మి రావు మసాంద్ నృత్యనిర్వహణకు వలయు నియమనిబంధనలను తెలయజేశారు. ఈ సృత్యపోటీలలో పాల్గొన్న కళాకారుల వివరాలను మరోచోట తెలియజేస్తున్నాము.

మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సారి విందు ప్రత్యేకత – అన్ని వంటకాలు ఇళ్ళల్లో తయారుచేసి నర నారీమణులు గరిటలు చేత ధరించి ఆప్యాయంగ, అభిమానంగ అన్నివంటకాలను అందరికీ ప్లేట్లల్లో వడ్డించారు. ప్రేక్షకులు, నిర్వాహకులు, ఆహ్వానితులు అందరూ షడసోపేతంగ తృప్తిగా భోజనం చేశారు. రెండున్నరకు మళ్ళీ నృత్యప్రదర్శనలు మొదలయ్యాయి. ఆ తరువాత అధ్యక్షులు శ్రీ శ్రీకొండ సత్యంగారు 1995 రాజాలక్ష్మి సాహిత్య బహుమానగ్రహీత ఆచార్య పి.ఎస్.ఆర్. అప్పారావుగారిని, శ్రీ రఘునాథ్ పరిచయం చేయగా సన్మానం చేశారు. శ్రీ అప్పారావు గారు తెలుగు నాట్యకళ పుట్టుకను, ఔచిత్యాన్ని, ఔన్నత్యాన్ని, అభిజాత్యాన్ని గురించి ప్రస్తావించారు. చిన్నారుల నాట్యకళా పోటీలు అవసరమా అన్న సంశయాన్ని వ్యక్తం చేశారు. ఆ తరువాత తెలుగు కళాసమితి ఉపాధ్యక్షులు డా. వర్ధా శ్రీశైలం ప్రపంచంలో అతి చిన్న వైద్యుడుగా ఖ్యాతిగాంచి, పలువురు ప్రముఖులచే కొనియాడబడిన, 1995 రాజాలక్ష్మి బహుమాన గ్రహీత డాక్టర్ అంబటి బాలమురళీకృష్ణను పరిచయం చేశారు. చి. బాలమురళీకృష్ణ మాట్లాడుతూ తాను తన అన్నగారు డా. జయకృష్ణ కలిసి చేసిన, చేస్తున్న వైద్యపరిశోధనలను గురించి తెలిపారు. భారతదేశకీర్తి నిలబెట్టడానికి విశ్వకళ్యాణానికి పనిచేస్తానన్నారు. ఆ తరువాత 75 సంవత్సరాలు నిండి, వాణిజ్యశాస్త్రమేధావి ఆచార్య వేమూరి వేంకట రామనాధముగారికి, షష్ఠిపూర్తి చేసుకున్న మన సంఘయావజ్జీవ సభ్యులు, మాజీ ట్రస్టీ అయిన శ్రీ చింతలపాటి శాస్త్రి ఆయన సతీమణి శ్రీమతి అలమేలుమంగ గారలను సన్మానించారు.

తరువాత శ్రీ కొచ్చెర్లకోట ప్రశాంత్ శ్రీకృష్ణరాయబార ఏకపాత్రాభినయాన్ని నవరసస్ఫోరకంగ అభినయించారు. శ్రీ మల్లెల రమణమూర్తి, కుమారి ఉష టౌనుపక్కకెళ్ళొద్దురా డింగిరీ అనే సినిమాపాటకు తోలుబొమ్మలాట రూపంలో నూతన తరహాలో అభినయించి ప్రశంసలనందుకున్నారు.

తరువాత శ్రీ కొచ్చెర్లకోట ప్రశాంత్ అమెరికాలో తెలుగువారి పిల్లలు తెలుగులోనే మాట్లాడాలనీ, అందుకొరకు పెద్దవాళ్ళందరూ సహకరించాలనీ అన్నారు. అమెరికాలో పెరుగుతున్నప్పటికీ కళానైపుణ్యంలో తగినరీతిలో పోటీపడాలి అని యువతకు సందేశాన్నిచ్చారు. డా. విస్సావజ్ఝల ప్రభాకర్‌గారు సాహిత్యాంశాల గురించి చాలా ఆసక్తికరంగ మాట్లాడారు.

తదుపరి అందరూ ఎదురుచూస్తున్న నాటిక 'సావిత్రి సవాల్' ప్రారంబమైంది. తన మితిమీరిన కోరికలతో భర్తను వేధించే ఒక సతీమణి కలలో యమధర్మరాజు సాక్షాత్కరించడం, అదేకల ఆమె కనులుతెరిపించి ఆమె సంసారాన్ని చక్కదిద్దడం నాటికలోని ప్రధానాంశాలు. ప్రొఫెసర్ అప్పాజోస్యుల సత్యనారాయణగారు ఈ నాటికకు దర్శకత్వం వహించడమేగాక యమధర్మరాజుగా తమ సహజనటనాకౌశలాన్ని ప్రదర్శించారు. భర్తగ, ప్రధానోపాధ్యాయుడుగా, బంట్రోతుగ, కానిస్టేబిలుగ, వివిధపాత్రలలో విభిన్నరీతులలో అభినయించి శ్రీ చిట్టిశర్మ ప్రేక్షకుల ప్రశంసలనందుకున్నారు. కుమారి రమాహరి భార్యగ, సావిత్రిగ సముచితరీతిలో చక్కగ నటించారు. డా కే.వి.ఆర్ చారిగారు నేపథ్యసంగీతం నిర్వహించారు. తరువాత నృత్యకళాపోటీలలో గెలుపొందినవారికి, వివిధ అంశాలలో పాల్గొన్నవారికి బహుమతులను ప్రశంసాపత్రాలను శ్రీమతులు కలశపూడి వసుంధర, దేవరకొండ కనకదుర్గలు అందజేశారు. శ్రీమతి కొచ్చెర్లకోట నిర్మల నాట్యపోటీల ఆవిర్భావం ఎలా అయిందో వివరించి ప్రతిసంవత్సరము కూడా ఇలాంటి పోటీలను తెలుగుకళాసమితి నిర్వహిస్తుందని చెప్పారు. చివరిగా శ్రీ కిడాంబి రఘునాథ్‌గారు వందనసమర్పణ చేశారు.

నదులన్నీ సాగరునికి, కళలన్ని నృత్యేశ్వరోపాసనకు, సమస్త భూతముల ఆనందోర్భవానికిఅంకితాలు. కళలకు, ఆవేశానుభూతులకు నిలయుడు నటరాజు ఆశీస్సులతో, కార్యకర్తల సహకారంతో, భవిష్యత్తులోకూడ తెలుగు కళాసమితి ఇటువంటి కార్యక్రమాలను అందించాలని ఆశిస్తూ....ముగిస్తున్నాను................



*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** - **Executive**
- **Professional** - **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

Topic: **Volcanoes**

- *Bharati Kalasapudi,* New Hyde Park, NY

( Every month 20 questions are being presented here. Answers could be found elsewhere in the magazine. readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated)

1. What is a volcano?
2. Why is it called volcano?
3. What are the tree types of volcanoes?
4. What is the most volcanically most active place in our solar system?
5. Who is Volcanologist ?
6. Where does the root of Volcanoes lie in the earth?
7. What is lava called in side mantle?
8. Why do volcanoes exist?
9. What are the seven major plates?
10. Where in U.S. does one find the most volcanoes?
11. What the four countries with the most of the volcanoes?
12. What are the two most active volcanoes in USA?
13. Which volcanoe keeps Hawaii expanding ?
14. Which Volcano buried the ancient city Pompeii in A.D. 79.?
15. Which volcano that lowered temperatures around the world?
16. Who was first to suggest that volcanoes can change climate?
17. Which volcanoes spews ash that turns in to sodium bicarbonate?
18. Who is the goddess of volcanoes?
19. What is ring of fire?
20. What is igneeus rocks?

( Answers 33 )


# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

# హాట్ న్యూస్

- రంగనాథ రామచంద్రరావు




ఒక చిన్న గాలితెర వాయుగుండంగా మారినట్టు...

ఒక నీటి కెరటం వున్నట్టుండి సుడిగుండంగా పరివర్తన చెందినట్టు...

ఆ దేశ శాంతి భద్రతల పరిస్థితి ఒక్క నెల రోజుల్లోనే జీవన్మరణ సమస్యగా రూపుదాల్చింది.

ముప్పై రోజులు-మూడు వేల ప్రాణాలు-ముప్పై లక్షల గృహాలు-మూడువేల కోట్ల దేశ సంపద వ్యూహాతీత మారణ హోమానికి బలి అయ్యాయి.

కర్ఫ్యూలు చావు ప్రశాంతతను ప్రసాదించాయి. కాల్పులు మరణ మృదంగాన్ని మ్రోగించాయి. ఇంట ఆకలి బయట తుపాకి ప్రజల్ని చిత్రవధకి గురి చేశాయి. రాకపోకలు నిలిచిపోవటంతో ప్రగతి స్తంభించిపోయింది.

విదేశాలు ముక్కుమీద వేలేసుకుని దూరం నుంచి చోద్యం చూడసాగాయి. రక్తసిక్తమైన రహదారులు, కాలిబూడిదగా మారిన ఇళ్ళు, ధ్వంసమైన దుకాణాలు, నిర్మానుష్యమైన వీధులు, నిర్జీవమైన వాహనాలతో దేశ చిత్రపటం సరికొత్త భయానక రూపాన్ని సంతరించుకుంది.

వీధుల్లో పోలీసులు, కుక్కలు తప్ప మరో జీవి లేదు. నిరాశ్రయులు పాఠశాలల్లో తలదాచుకోగా, క్షతగాత్రులు ఆస్పత్రుల్లో చావుతో పోరాడుతున్నారు. ప్రజల ధన మాన ప్రాణాలతో చెలగాటమాడిన అరాజకత్వం తాకిడికి మానవత్వం మటుమాయం కావటంతో ప్రభుత్వం భళ్ళున కళ్ళు తెరిచింది.

దేశ శాంతి భద్రతల తక్షణ పునరుద్ధరణ కొరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ప్రజా ప్రతినిధులు రక్షణ విభాగం అధికారులు, మేధావులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశ ఆరంభం కాగానే ప్రైమ్ మినిష్టరు అంతరంగిక భద్రతా అధికారులపై చిందులు తొక్కారు.

"ఏమిటీ మారణహోమం? ఇవి మత కలహాలా? కుల తగాదాలా? ఉగ్రవాదమా? విదేశీ హస్తమా?"

ఆయన గర్జన సమావేశం హాలులో పలుమార్లు ప్రతిధ్వనించింది. ప్రజా ప్రతినిధులు, రక్షణ అధికారులు ముఖాముఖాలు చూసుకున్నారు. ఎయిర్ కండిషనర్లు నిర్విరామంగా పనిచేస్తున్నా వారికి చెమట్లు పడుతున్నాయి. కొందరు ఎదుట వుంచబడిన చల్లటి నీళ్ళు తాగి ధైర్యం తెచ్చుకున్నారు. అప్పటికి గాని వారి గొంతు పెగల్లేదు. చిట్టి చివరికి వారంతా ముక్తకంఠంతో వెల్లడించిన పరమ సత్యం ఏమంటే-'ఇది కుల, మతాల పేరుతో విదేశీ శక్తులు సాగిస్తున్న ఉగ్రవాదం' అని.

అయినా వారి సమాధానం ప్రైమ్ మినిష్టర్‌కి సంతృప్తినివ్వలేదు. అప్పుడాయన మేధావి వర్గంవైపు తిరిగారు. అంతవరకు ప్రేక్షకుల్లా మౌనం దాల్చిన మేధావి వర్గం గళం విప్పింది. తమ చదువు, సంస్కారాన్ని అనుభవాలతో మేళవించి ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన తర్కబద్ధ, శాస్త్రీయ దృక్పథాన్ని బయటపెట్టింది.

"శాంతి భద్రతల సమస్య పరిష్కారానికి ముఖ్యంగా మూడు అంశాలు ఉపకరిస్తాయి. మొదటి అంశం-ఈ సమస్య ప్రబలడానికి దోహదం చేసే మూలకారణం మన సమాజంలోనే వుంది. దాన్ని ముందుగా మనం పరిష్కరించాలి. రెండవ అంశం-కలహాలు చెలరేగినవుడు మనం అంటే ప్రభుత్వం, పోలీసు విభాగం అత్యంత చాకచక్యంగా, నిజాయితీగా, ధైర్యంగా ప్రజల ధన మాన ప్రాణాలను రక్షించడానికి కృషి చేయాలి. మూడవ అంశం కలహాలవల్ల ప్రజలు సర్వస్వం కోల్పోయాక వారికి నష్ట పరిహారాలిచ్చి చేతులు కడుక్కోవటంతో మన కర్తవ్యం పూర్తి కాదు. అరాచకానికి బాధ్యులైన దోషులు ఎవరైనా ఎంత పెద్ద హోదాలోవున్నా వారిని కనుక్కొని బంధించి శిక్షించాలి. రాజకీయ కారణాలవల్ల వారిని శిక్షించటంలో మనం ఏమాత్రం కనికరం చూపినా ఇది పరోక్షంగా మనం అరాజకత్వాన్ని ప్రోత్సహించినట్టే అవుతుంది. అయితే మన దేశ ప్రజల దౌర్భాగ్యం ఏమంటే- శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన పై మూడు అంశాల్లో ఏ ఒక్కటీ మనం తు.చ. తప్పకుండా పాటించటం లేదు.

హాలులో సూది పడితే విన్పించేటంత నిశ్శబ్దం చోటుచేసుకుంది. మేధావుల వాదన విన్నాక అక్కడున్న వారిలో కొందరు ఆక్రోశంతో చిర్రుబుర్రులాడగా మరికొందరు సిగ్గుతో తలలు వంచుకున్నారు.

చివరికి ప్రైమ్ మినిష్టర్ మేధావులను సంబోధిస్తూ తన నిర్ణయాన్ని ఇలా ప్రకటించారు-"మీరు సూచించిన విషయాలు ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైనవే. అందువల్ల మీలోనే కొందరు ఒక కమిటీగా ఏర్పడి నెల రోజులుగా దేశాన్ని పీల్చి పిప్పిచేసిన కలహాలకు మూలకారణాన్ని పరిశోధించి సవివరమైన నివేదికను ప్రభుత్వానికి అందజేసే బాధ్యత మీకు అప్పగించబడుతోంది. ఈ పరిశోధన కోసం ఏర్పడే కమిటీలో రాజకీయ నాయకులుగానీ, ప్రభుత్వ ఉద్యోగులుగానీ సభ్యులుగా వుండరు. పరిశోధన నిజాయితీగా, నిష్పక్షపాతంగా జరగాలని మా అభిమతం. అందుకు మీకు అవసరమైన సహాయ సహకారాల కొరకు దేశంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల సేవల్ని వాడుకునే హక్కు మీకు ఇవ్వబడుతుంది"

సమావేశం ముగిసే సమయానికి అక్కడున్న వారిలో మూడవ వంతు మంది ముఖాలు తమ కళను కోల్పోయాయి.

* * *

మేధావుల వేట మొదలయింది.

అప్పుడప్పుడే దేశంలో సాధారణ స్థితులు నెలకొంటున్నాయి. మేధావి సభ్యుల బృందం మొట్టమొదటి విమానయాన సేవల్ని వాడుకుంది. ఆకాశంలో మేధావుల పరిశోధన మొదలయింది. దేశపు నాలుగు దిక్కుల సరిహద్దుల నుంచి మొదలుకొని ప్రతి పెద్ద నగరంలోనూ వారు భూతద్దంతో సమస్య మూలకారణాన్ని అన్వేషించారు. చివరికి వారు కనుగొన్న రహస్యమేమంటే ఈ మారణకాండలో విదేశీ గూఢచారుల అదృశ్య హస్తం వుందని, దేశాన్ని అస్థిరం చేసి ముక్కలు చేయటానికి కొన్ని శత్రు దేశాలు ఉగ్రవాదులకు శిక్షణనిచ్చి దేశంలోకి వదిలాయి. ఈ ఉగ్రవాదులే దేశపు ముఖ్యమైన నగరాల్లో మతకలహాలను సృష్టించారు. వాటి పరిణామమే ఈ మారణకాండ! అయితే ఈ మతకలహాలు అసలు కలహాలు మొదలైన పక్షం రోజుల తర్వాత ప్రారంభమయ్యాయి. అంటే ఈ కలహాలకు 'మూల' కారణం మతకలహాలు కావు. ఆ మూలకారణాన్ని తెలుసుకోవాలంటే పక్షం రోజులకు ముందు ఏం జరిగిందో కనిపెట్టాలి.

అది తెలుసుకోవటానికి మేధావులు విమానం దిగి రైలెక్కారు. దేశంలోని రాష్ట్రాలన్నీ తిరుగుతూ ప్రతి పట్టణంలోనూ పరిశోధన జరిపారు. రాష్ట్రాల్లో పర్యటిస్తుంటే వారికి మతకలహాలకు ముందు రాజకీయ పక్షాల మధ్య పోట్లాటలు జరిగాయని తెలిసింది. దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే విషయం తెలిసింది. అయితే అన్నిటికంటే ముందు 'ఫలానా' రాష్ట్రం నుంచే ఈ పార్టీ కలహాలు చెలరేగినట్టు మేధావుల పరిశోధనలో వెల్లడైంది. ఇక మేధావులంతా ఆ రాష్ట్రం మీద పడ్డారు. ఆ రాష్ట్రంలో విహరించటానికి రైల్వే సర్వీసు గొప్పగా ఉపకరించలేదు.

ఇక మేధావుల కమిటీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను ఆశ్రయించింది. బస్సులు మేధావుల్ని రాష్ట్రంలోని ప్రతి మూలకు మోసుకెళ్ళాయి. ఎండనక వాననక మేధావులు అవిశ్రాంతంగా శ్రమించారు. చివరికి వారికొక్క విషయం అర్థమైంది. చిన్నచిన్న కాలవలన్నీ ఓ నదిలోకి వెళ్ళి కలిసినట్టు రాష్ట్రంలోని విభిన్న ప్రాంతాల్లో జరిపిన పరిశోధనలన్నీ ఒకే ఊరివైపు వేలెత్తి చూపసాగాయి. చివరికి మేధావులు ఆ సదరు ఊరి మీద తన దృష్టి నిలిపారు.

అదొక మోస్తరు పట్టణం!

ఆ ఊళ్ళో అడుగు పెట్టాక మేధావులకు ఆశ్చర్యమనిపించింది. అక్కడ ప్రజల, ప్రభుత్వ కార్యకలాపాలన్నీ యధాలాపంగా జరిగిపోతున్నాయి. నెల క్రితం అక్కడ ఓ పెద్ద మారణహోమం జరిగిన ఛాయలే కనిపించటం లేదు. దేశాన్ని ఓ వూపు వూపిన అరాచకత్వానికి అదే పట్టణం జన్మస్థానమని మేధావులకు నమ్మశక్యం కాలేదు. అయినా నిరాశ పడకుండా వారు తమ పరిశోధనను కొనసాగించారు.



పార్టీ కలహాలు చెలరేగటం వరకు మేధావులకు తెలుసు. అంతకు ముందు ఏం జరిగింది? పార్టీల మధ్య కలహాలకు కారణభూతమైన అంశమేమిటి? ఒక రోజంతా శ్రమించాక మేధావులు కొంత సమాచారం రాబట్టారు. పార్టీల పోట్లాటలు జరగటానికి ముందు రోజు పోలీసులకు, విద్యార్థులకు మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. పోలీసుల చేతిలో భంగపడ్డ విద్యార్థులు రాజకీయ పార్టీలను ఆశ్రయించారు. విద్యార్థులు పార్టీల వారిగా చీలిపోవటంతో విద్యార్థుల కలహం పార్టీల కలహంగా రూపు దిద్దుకుందని తేలింది.

అసలు విద్యార్థులు పోలీసులతో ఎందుకు తలపడ్డారు? మేధావులు ఇదే విషయం కూపీలాగారు. ఈ విషయంలో పోలీసులు వాళ్ళకు సహకరించారు. పట్టణంలోని రెండు పాఠశాలల విద్యార్థుల మధ్య ఘర్షణ జరుగుతుంటే నివారించటానికి పోలీసులు రంగంలోకి దిగారు. అప్పుడు విద్యార్థులు రాళ్ళు రువ్వటంతో పలువురు పోలీసులు గాయపడ్డారు. దాంతో పోలీసులు కూడా లాఠీఛార్జీ జరిపి విద్యార్థులను చెదరగొట్టారు. అలా విద్యార్థుల మధ్య కలహం పోలీసులతో కలహంగా మారిపోయింది.

ఇక మేధావుల కమిటీ ఆ రెండు స్కూళ్ళపై పడింది. పక్క పక్కనే గల రెండు మునిసిపల్ స్కూళ్ళు అవి. విద్యార్థుల మధ్య కలహం ఎందుకు జరిగిందో మేధావులు ఆరాతీస్తే అసలు తగాదా రెండు స్కూళ్ళలో చిన్న స్కూలు అయిన గాంధీ మెమోరియల్ మునిసిపల్ స్కూల్ నుంచే మొదలైందని తెలిసింది. ఆ స్కూల్లో విద్యార్థులు రెండు గ్రూపులుగా చీలిపోయి రాళ్ళు రువ్వుకుంటూ పోట్లాటకు దిగారని ఆ పోట్లాటకు ఆకర్షింపబడి పక్క స్కూలు విద్యార్థులు కూడా గ్రూపులువారీగా చీలిపోయి పోట్లాటలో పాలుపంచుకున్నారని తెలిసింది.

* * *

"గాంధీ మెమోరియల్ మునిసిపల్ హైస్కూల్!"

అహింస కోసమే తన ప్రాణాల్ని బలిపెట్టిన మహనీయుడి స్మారక చిహ్నంగా వెలసిన వున్నత పాఠశాల అది! అదే స్కూలు దేశాన్ని నెల రోజులపాటు స్మశానంగా మారటానికి కారణభూతమని మేధావులు నమ్మలేక పోయారు.

స్కూల్ హెడ్‌మాష్టరు మేధావుల ముందు వినయంగా నిల్చొని వున్నాడు. నవచైతన్యంతో ఆయన ముఖం కళకళలాడుతుంది. భావిభారత పౌరుల్ని ప్రగతిశీల శక్తులుగా తీర్చిదిద్దటానికి కంకణం కట్టుకున్న వాడిలా ఆయన ముఖం వెలిగిపోతుంది.

"చెప్పండి! మీ స్కూల్లో విద్యార్థులు ముఠాలుగా విడిపోయి పోట్లాటకు దిగటానికి కారణమేమిటి? ఆ పోట్లాటకు ముందు ఏం జరిగింది?" మేధావుల ప్రశ్నకు ఆయన సూటిగా జవాబు చెప్పాడు.

"దానికి అసలు కారకుడ్ని నేనే!"

"మీరా?" మేధావులు ముఖాలు చూసుకున్నారు. "అసలు జరిగిందంతా వివరంగా చెప్పండి"

హెడ్ మాస్టరు గొంతు సవరించుకున్నాడు "ఆ రోజు ఉదయం స్కూల్ అసెంబ్లీ జరుగుతోంది. విద్యార్థులు అంతా వరుసల్లో నిల్చొని వున్నారు. అబ్బాయిల వరసల ప్రక్కనే అమ్మాయిల వరసలు వున్నాయి. నేను ఎదురుగా నిల్చొని విద్యార్థుల చేత ప్రార్థన జరిపిస్తున్నాను. అంతలో ఓ ఆరవ తరగతి విద్యార్థి తన క్లాస్‌మేటయిన విద్యార్థిని వైపు ఓ చీటి విసిరాడు. అయితే గాలి వీచటంతో ఆ చీటీ ఎగిరి నా ముఖానికి తగిలింది. నేను వులిక్కిపడి ఆ చీటీని అందుకున్నాను. దాన్ని విప్పి చదివితే నాకు కళ్ళు తిరిగిపోయాయి."

"ఇంతకీ ఆ చీటీలో ఏముంది?" మేధావులంతా ముక్తకంఠంతో ప్రశ్నించారు.

"ఇదుగో, మీరే చదవండి" అంటూ టేబుల్ సొరుగులో కాస్సేపు వెదికి నలిగిన చీటీని వాళ్ళకు అందించాడు హెడ్‌మాష్టరు.

మేధావులు దాన్ని విప్పి చూశారు. అందులో ఇలా వుంది–

"శ్రీదేవిలా ఒంపు సొంపులుగల నా కలలరాణి పింకీకి,

'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. నిన్ను చూసిన మొదటి క్షణమే ప్రేమించాను. నీ మనసుతోసహా నీ శరీరంలోని ప్రతి పార్ట్‌ని నేను పిచ్చిగా లవ్ చేస్తున్నాను. నీ మత్తెక్కించే కళ్ళను, మైమరపించే ఒంటి రంగునూ, మెడొన్నాలా గుండ్రంగా తిరిగిన బ్రెస్ట్‌ను, నగ్మాలాంటి సన్నటి నడుమును, మాధురిలాంటి అందమైన షేపులను–ఒక్కటేమిటి నీ శరీరంలోని ప్రతి అంగాన్ని నేను ప్రేమిస్తున్నాను. డియర్, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న నీ అందమైన బ్రెస్ట్ షేపులపై ఆ విలన్ మోహన్‌గాడి కన్నుపడింది. నువ్వు నడుస్తుంటే బ్రా లేనందువల్ల అవి పైకీ కిందకీ వూగుతున్నాయి. సో, నేనొక బ్యూటీఫుల్ ఫారిన్ బ్రా ప్రెజెంట్ చేయాలనుకుంటున్నాను. సాయంత్రం పార్కులో కలుస్తావు కదూ. నా ప్రెజెంటేషన్‌కి బదులు నువ్వొక గిఫ్ట్ ఇవ్వాలి సుమా. నాకొక ఇంగ్లీష్ కిస్ ఇవ్వాలి. మాధురిలా విరగబూసిన వూల మాదిరిగా పెదవులను కిస్ చేస్తే మెక్‌డొవాల్డ్ తాగినంత కిక్ ఎక్కుతుంది."

ఇట్లు
నీ ప్రేమ వూజారి
రాజు

మేధావులంతా నోళ్ళు వెళ్ళబెట్టుకుని ఆ ఉత్తరాన్ని చదువుతూ వుంటే హెడ్‌మాస్టర్ చెప్పసాగాడు. "అది చదవగానే కోపంతో నాకు ఒళ్ళు తెలియలేదు సార్. రాజును చాచి లెంపకాయ కొట్టాను. అది చూసి మోహన్ అనే అతని సహ విద్యార్థి ఫక్కుమని నవ్వాడు. తన ప్రేయసి ముందు ఇన్సల్ట్ కావటమేకాక తన విరోధి తనను చూసి నవ్వటం చూసి రాజు రెచ్చిపోయాడు. ఉన్నట్టుండి ఎగిరి సినిమాలో మాదిరిగా మోహన్‌పై పడ్డాడు. నేను వారించేలోగా వారిద్దరు ఎడాపెడా గుద్దుకున్నారు. వారిద్దరి సపోర్టర్స్ కూడా ఈ పోట్లాటలో పాల్గొన్నారు. మాకు విసుగొచ్చి ఆ రోజు క్లాసులు రద్దుచేశాం. ఈ పోట్లాట అంతటితో ఆగలేదు. పక్క స్కూలు విద్యార్థులు కూడా ఇందులో కలిశారు. తర్వాత పోలీసులు రావటం, లాఠీ

ఛార్జీ, వూరంతా కర్ఫ్యూ, కాల్పులు–ఇవన్నీ జరిగాయి!

మేధావులు ఆశ్చర్యంతో హెడ్మాష్టరు చెప్పింది విన్నారు. దేశమంతా అల్లకల్లోలం కావటానికి మూలకారణం ఓ ఆరవ తరగతి విద్యార్థి రాసిన 'ప్రేమలేఖ' అని వారికి నమ్మబుద్ధి కాలేదు. వారు వెంటనే రాజును పిలిపించి ప్రశ్నించారు.

రాజుకు పన్నెండేళ్ళు వుంటాయి. ఇంకా యుక్త వయసులోకి అడుగుకూడా పెట్టని బాలుడు. అయినా అతనిలో వయసుకు మించిన అధునికత చోటుచేసుకుంది. కాలర్ ఎగరేస్తూ మేధావుల బృందం ముందు నిర్లక్ష్యంగా నిల్చున్నాడు.

"బాబు, నీదింకా చదువుకునే వయసు, అప్పుడే ప్రేమలేఖలు రాయటం తప్పుకాదా?" మేధావుల ప్రశ్న విని పిచ్చివాళ్ళను చూసినట్టు వారివైపు చూస్తూ నిర్భయంగా అన్నాడు రాజు.

"మీరు పాతకాలం మనుషులు, మీకు లైఫ్, లవ్ అనేవి తెలియవనుకుంటాను. బహుశా మీరు టి. వి.లు చూడరనుకుంటాను. స్టారీలోను, జీలోను ఎలాంటి లవ్ స్టోరీస్ వస్తున్నాయో మీరు చూస్తున్నారా? మొన్న పరంపరలో హైస్కూల్ స్టూడెంట్ తన గర్ల్‌ఫ్రెండ్‌ను కిస్ పెట్టుకున్నాడు. నేను కేవలం లవ్ లెటర్ మాత్రమే రాశాను. వాళ్ళు లైఫ్‌ని ఎంత జాలీగా ఎంజాయ్ చేస్తారో తెలుసా? మేమలా చేయటం తప్పా? మీకెవరికీ ఇబ్బంది లేనపుడు మీరు మా పర్సనల్ విషయంలో ఇంటర్‌ఫియర్ ఎందుకవుతారు?"

రాజు ప్రశ్నలకు మేధావులు జవాబు చెప్పలేదు.

వారికి దేశాన్ని చిన్నాభిన్నం చేస్తున్న అసలు సమస్యకు సమాధానం కావాలి. అది దాదాపు ఇప్పుడు వారికి లభించింది.

సుదీర్ఘ చర్చల అనంతరం వారంతా కలిసి ఓ నిర్ణయానికి వచ్చి శాంతిభద్రతల సమస్యకు మూలకారణం గురించి తమ పరిశోధన ఫలితాన్ని తెలుపుతూ నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించారు.

దాని సారాంశం ఇది–

"ఇంతవరకు మన దేశ శాంతిభద్రతలను భంగపరచి దేశంలో అరాజకాన్ని సృష్టించటానికి విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయన్న విషయాన్ని మేము నమ్మలేదు. కాని మా పరిశోధన అనంతరం వాటిని నమ్మవల్సి వస్తోంది. అయితే ఈ కుట్రలు రెండు రకాలుగా జరుగుతున్నాయి. ఒకటి నేరుగా విదేశీ గూఢచారులు టెర్రరిస్టులకు శిక్షణనిచ్చి, దేశాలపైకి వదుల్తున్నాయి. రెండవది 'మీడియా' ద్వారా విదేశీ సంస్కృతిని మనదేశ పౌరుల లేత మనస్సుల్లో చొప్పించి వారిని వున్మాదులుగా మారుస్తున్నాయి. మొదటి పద్ధతి కుట్రను మనం తిప్పికొట్టవచ్చు. కాని రెండవదాన్ని ఎదుర్కోవటం కష్టమే. ఎందుకంటే ఈ పద్ధతి ద్వారా పౌరుల మనస్సుల్లో చిన్నప్పటి నుంచే దేశభక్తి, మానవత్వం, తమ సంస్కృతిపట్ల గౌరవభావాన్ని నశించిపోయేలా చేసి, విదేశి ఫ్యాషన్లు ఆడంబరాలు, వ్యసనాలకు బానిసలుగా మార్చడం జరుగుతుంది. అలాంటి వున్మాద దశలో వేరుచేసి చిన్న చిన్న తప్పులను సంఘ విద్రోహ శక్తులు, విదేశీ గూఢచారులు వాడుకుని దేశంలో అరాజకం సృష్టించి, దేశాన్ని ముక్కలు చేయటానికి ప్రయత్నిస్తున్నాయి. అందువల్ల మనం ముందుగా దేశంలోకి వెల్లువలా ప్రవహిస్తున్న విదేశీ సంస్కృతి ప్రవాహాన్ని అడ్డుకోవాలి. అప్పుడే దేశం శాంతియుతంగా వుంటుంది."

ఈ నివేదికను పరిశీలించి ప్రతిస్పందించిన ప్రభుత్వం వెంటనే ఓ బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లు సారాంశం ఇది–"దేశంలో ఇటీవల జరిగిన అరాచకానికి మూలకారణాన్ని కనుగొన్న మేధావుల కమిటీ సూచించిన అంశాలతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది. అయితే మేధావుల సూచన ప్రకారం విదేశీ మీడియాలను నిషేధించిన యెడల కోట్లాది విదేశీమారక ద్రవ్యం కోల్పోయి దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. అందువల్ల దీనికి ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఓ మార్గాన్ని కనుగొంది. అదేమంటే–విదేశీ మీడియాను తలదన్నే కార్యక్రమాలను రూపొందించి స్వదేశీ టి.వి.లోని అదనపు ఛానల్స్ ద్వారా పౌరులకు అందించటానికి నిర్ణయించింది."





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# ఆనాటి తెలుగు నాడు

గవరసాన సత్యనారాయణ, బోస్టన్

ఆనాటి "తెలుగు నాడు" వైభవంగా ఉండేది అంటే నిజమేనా అన్న సందేహం కలుగుతుంది.

అప్పటికి మద్రాసు నగరానికి పునాదిరాయి పడలేదు.

ఆనాటికి శ్రీసీతారామచంద్రులకు భద్రాచలంలో గుడి కట్టలేదు.

క్రీ.శ. 1606లో డచ్‌దేశీయులు, క్రీ.శ.1611లో బ్రిటిషువారు తెలుగు తీరంలో అడుగు పెట్టారు. ఆంగ్లేయ వర్తకులు "గ్లోబు" ఓడలో మొట్టమొదటి సారిగా పెద్దపల్లి (నిజాంపట్నం) రేవుని దర్శించి, 1611లో దిగారు. బ్రిటిషు ఈస్టు ఇండియా కంపెని వారు కోరమాండల్ తీరంలో ఉన్న పట్టణాలతో వ్యాపారం చెయ్యమని, పదిహేనువేల బ్రిటిషు పౌనుల పెట్టుబడితో, ఇద్దరి డచ్ వర్తకుల ఆధ్వర్యంలో "గ్లోబు" నౌకను పంపారు. గ్లోబు నౌక ప్రయాణం కుంపెణి (బ్రిటిషు ఈస్టు ఇండియా కంపెని వార్కి తెలుగువారు పెట్టిన పేరు) వారి సప్తమ ప్రయాణం. అప్పటికే కుంపెణివారు ఆరు నౌకలను భారతదేశానికి, బర్మా, సయాం, సుమత్రా, జపానులతో వ్యాపారం చెయ్యమని పంపారు. భారతదేశపు పశ్చిమతీరంలో పోర్చుగీసువారు (వీరిని బుడతకీచులని తెలుగువారనేవారు) గోవాలో, సూరత్‌లో, కాలికట్‌లో అప్పటికే వ్యాపార స్థావరాలను నెలకొల్పారు. వారు బ్రిటిషునౌకలు భారతదేశపు పశ్చిమ తీరంలోనికి రాకుండా అడ్డుకునేవారు. అందువలన బ్రిటిషువారు తూర్పుతీరంలో అడుగు పెట్టారు.

ఆంగ్లేయులు తెలుగు తీరానికి రాకముందే నాగపట్నం, సాన్‌థోమ్(చెన్నపట్నము)లలో బుడతకీచులు, పులికాట్‌లో డచ్చి ఈస్టు ఇండియా కంపెనివారు, తరంగపాడి(ట్రాంక్యు బార్)లో డేనిష్ ఈస్టు ఇండియా కంపెనివారు వ్యాపార స్థావరములను ఏర్పరచుకున్నారు. డచ్చివారు క్రీ.శ. 1606 సంవత్సరంలో పెద్దపల్లిలోను, మచిలీ పట్నంలోను వ్యాపారానికి, నివాసానికి వీలుగా భవనాలను కట్టుకున్నారు. ఈనాటికి డచ్చివారి భవన శిథిలాలు, అవశేషాలు భిమిలిపట్నంలో ఉన్నాయి.

389 సంవత్సరాల క్రితం విదేశీయులు తెలుగుతీరానికి ఎందుకు వెళ్ళారు? ఆ రోజుల్లో ప్రయాణాలు ఏమైనా తేలికైన విషయమా? 1611 సంవత్సరం జనవరిలో లండనులో బయలుదేరిన "గ్లోబు"నౌక, కేప్ ఆఫ్ గుడ్ హోపు అగాన్ని చుట్టి మచిలీ పట్నతీరంలో లంగరు వేయుటకు ఎనిమిది నెలలు పట్టింది. విదేశీయులు ముచ్చటి పడి కొనుకున్న వస్తువు లేమిటి? వారు తెలుగు ప్రజలకు ఏ వస్తువులను అమ్మారు? ఆనాటి తెలుగువారి ఆచార వ్యవహారాలను బ్రిటిషు వర్తకుడు మెథ్‌వోల్డు, డచ్చివర్తకుడు షోరర్ చక్కగా వర్ణించారు.

విదేశీనౌకలు తెలుగు దేశానికి రాకముందే దేశీనౌకలు అరేబియా సముద్రంపై ప్రయాణంచేసి హజ్ యాత్రికులను మెఖా రేవులో దింపుతున్నాయి. ఈ నౌకలే అరబ్బుదేశాలకు బియ్యం, నూనె, పప్పుదినుసులు, నీలిమందు, మేలైన వస్త్రాలను తీసుకుని వెళ్ళుతున్నాయి. మచిలీపట్నంలో తయారైన తెల్లపంచెలను అరబ్బుదేశీయులు "తలపాగా" చుట్టుకునేవారట.

బంగాళాఖాతాన్నిదాటి దేశీనౌకలు తూర్పుదిశగా ప్రయాణంచేసి అరఖాన్(ఉత్తరమయన్మార్), పెగు (దక్షిణ మయన్మార్), తెనాసరిమ్(మలేసియా), సుమత్రా దీవులలో వజ్రాలను, తెలుపు బట్టలను, రంగు చీరలను, రంగునూలు దారాలను దింపుతున్నాయి. ఆయాదేశాలనుండి చైనా సిల్కుబట్టలను, సిల్కుదారాన్ని, పోర్సలీను పాత్రలను, గంధకం, తగరం, పాదరసం, మిరియాలను దిగుమతి చేసేవారు. ఆనాటి విదేశీవ్యాపారం పార్శ్వవర్తకుల, ధనికులైన కోమటి వ్యాపారస్తుల చేతిలో ఉండేది.

పదిహేనవ శతాబ్ద ప్రారంభంలో ఆంధ్రదేశాన్ని "తెలంగాణా" లేక "గోల్కొండ రాజ్యం" అనేవారు. తెలంగాణా సరిహద్దులు ఉత్తరాన గోదావరినది (రాజమండ్రి దుర్గం) దక్షిణాన కావేరినది, పశ్చిమాన బహమని సుల్తానులరాజ్యం, తూర్పున కోరమాంగల్ తీరం.

పార్శీ దేశంలోని 'హమదాన్' నుండి భారతదేశానికి సుల్తాన్ కులికుతుబ్ ముల్క్‌శరణార్థిగా వచ్చి, దక్కను సామ్రాజ్యాధిపతి బహమని సుల్తానుకి అంగరక్షకుడిగా చేరాడు. తన మేధస్సుతో మంత్రిపదవి వరకు పైకి ఎదిగి, తెలంగాణా రాజ్యానికి బహమని సుల్తానుల గవర్నరుగా వచ్చాడు. బహమని రాజ్యం బలహీన పడినప్పుడు, గోల్కొండ రాజుగా ప్రకటించుకున్నాడు. పెద్దపల్లి, మచిలీపట్నం రేవులు, కొండవీడు, నరసాపురం, రాజమండ్రి, వరంగల్లు గోల్కొండ రాజ్యంలోనివే. ఎగుమతి దిగుమతి సుంకాల ద్వారా వచ్చే ఆదాయం కోసం గోల్కొండ నవాబు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకొనుటకు వ్యాపార్థ స్థావరాలను కట్టుకొనుటకు విదేశీయులకు అనుమతి ఇచ్చారు.

ఆనాటి తెలుగుదేశం పాశ్చాత్యులకు రెండులేక మూడు పంటల నిచ్చే అందమైన పచ్చటి సీమగా కన్పించింది. కృష్ణాగోదావరి నదులు ప్రవహించే సారవంతమైన భూమిగా, తూర్పు కనుమలకు పశ్చిమంగా ఉన్న ప్రదేశంలోకూడ భూములు మంచి ఫలసాయాన్ని ఇచ్చే ప్రాంతాంగా కన్పించింది. దక్కను పీఠభూమిలో చెరువుల ఆధారంగా చేస్తున్న వ్యవసాయాన్ని, పంటకాలువల నిర్మాణంలో సివిలు ఇంజనీరింగు నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. గోదావరి నదిపై నరసాపురమునకు దగ్గర ఉన్న రాతి వంతెన వంటిది యూరోపులో లేదని, ఏదైనా పోల్చవలసి వస్తే 'మాన్‌చెస్టర్' వంతెనతో పోల్చవచ్చునని వ్రాశారు.

మెరుగైన రహదారులు ఆనాటి తెలుగు దేశంలో ఉన్నాయి. పల్లెలనుండి సరుకును సంతకు రెండు ఎడ్లబళ్ళల్లో తీసుకుని వెళ్ళేవారు. మూడువందల పౌన్లు (136.4 కిలోలు) బరువున్న సరుకును ఒక్క బండిలో వేసేవారు. ఒంటెద్దు బండిలు కూడా ఉండేవి. ఒక రోజులో 36 మైళ్ళు ప్రయాణం చెయ్యగలిగేవారు. ధనవంతులు ఎనిమిది మంది మోసే పల్లకిలో ప్రయాణం చేసేవారు. గుర్రాలపై ప్రయాణం రాజులకు, ప్రభుత్వ లేక, సైనికాధికారులకే పరిమితం. అరేబియానుండి గుర్రాలను దిగుమతి చేయటంవలన వాటి ఖరీదు హెచ్చు. సామాన్యులకు అందుబాటులో లేవు.

ఆరోజుల్లో సామాన్య ప్రజలకు తపాలా సౌకర్యం లేదు. యాత్రికులు ఒక ఊరినుండి మరొక ఊరికి పోయినప్పుడు బంధుజనాల క్షేమసమాచారములను తెలియ జెప్పేవారు. కాశీయాత్రలు, తీర్థయాత్రలవలన యాత్రికులే వార్తాహరులుగా ఉపయోగపడేవారు. వర్తకులు, అధికారులు గుర్రాలపై అంచెలుగా ఉత్తరాలను మచిలీపట్నంనుండి గోల్కొండకు, అక్కడినుండి పశ్చిమాన ఉన్న గోవాకు, సూరత్‌కు, దభోలుకి పంపినట్లు అధారాలున్నాయి.

బ్రాహ్మణులు, కోమట్లు శాఖాహారులని, మిగిలిన కులాలవారు ఆవుమాంసం తప్పించి అన్ని రకాల మాంసాలతోపాటు కాయకూరలు

తినేవారని, ఎంత డబ్బు ఇచ్చినా, పాశ్చాత్యులకు మాంసంకోసం ఆవులనిగాని, ఎద్దులనుగాని అమ్మేవారుకారని విదేశీ వర్తకులు వ్రాశారు. మేకలు, కోళ్ళు, కోడిగ్రుడ్లు, వెన్న, పళ్ళు, కాయకూరలు సమృద్ధిగా దొరికేవి. గోల్కొండ సమీప ప్రదేశంలో ద్రాక్ష పండించే వారు. ద్రాక్షనుండి మత్తుద్రవ్యాన్ని(వైన్) తయారుచేసి జబ్బుపడినవార్కి, పురిటి స్త్రీలకు ఇచ్చేవారు. పొగాకు పండించి ఎగుమతిచేసేవారు గాని తక్కువమంది కాల్చేవారు.

స్త్రీలు చీరను నడుంనుండి క్రిందిభాగానికి చుట్టి, మిగిలిన భాగాన్ని శిరస్సు పై కప్పి భుజాలపై వేలాడేటట్లు చేసేవారు. వక్షస్థలాన్ని కప్పుటకు సన్నని బట్టతో కుట్టిన చోలీని మోచేతులవరకు వేసేవారు. మోచేతినుండి మణికట్టువరకు బంగారు ఆభరణాలతో అలంకరించేవారు. చెవులకు బంగారు దుద్దులు, ముక్కుకి కుడి ప్రక్కన ముత్యంగాని, కెంపుగాని పొదిగిన బంగారు పుడక పెట్టుకునేవారు. చిన్నపిల్లలకు అయిదు సంవత్సరాలు వచ్చేవరకు బట్టలు కట్టేవారుకారు. పురుషులు పొలంలో పని చేసినప్పుడు గోచీ పెట్టుకునేవారు. పండుగలకు, ప్రభుత్వాధికారులను దర్శించినప్పుడు, తెల్లపంచెను నడుంకి కట్టుకుని, భుజాలపై కండువా కప్పుకునేవారు.

మగవారికి, ఆడువారికి ఒకే రీతి పొడవైన జుట్టు ఉండేది. మగవారు సిగ చుట్టుకునేవారు. ఆడువారు జడగానో, కొప్పుగానో కేశాలంకారణ చేసుకునేవారు. పెళ్ళి అయ్యేవరకు బ్రహ్మచారులు గెడ్డం గీసుకునేవారు కారు. పెళ్ళిళ్ళు అన్ని బాల్యదశలోనే అయ్యేవి. ఆడపిల్లలకు పన్నెండు సంవత్సరాల లోపులో పెళ్ళి కాకపోతే తప్పు పట్టుకునేవారు.

బ్రాహ్మణులు అర్చకత్వము గాని, వైదికవృత్తిని గాని అవలంబించేవారు. లేదా ప్రభుత్వ అధికారులుగా, లేఖరులుగా, ద్విభాషులుగా, చిటా పద్దులు వ్రాయుటలో దిట్టలుగా చెలామణి అయ్యేవారు. కోమట్లు దేశీ, విదేశీ వ్యాపారం చేసి ధనికులుగా ఉండేవారు. కాపువారు వ్యవసాయ వృత్తిని చేపట్టి, ఒక సంవత్సరంలో రెండు లేక మూడు పంటలు పండించేవారు. అయినా గోల్కొండ నవాబులు విధించిన భూమిపన్ను కట్టలేక బాధపడేవారు. కరువు వచ్చినపుడు; పంటలు పండనప్పుడు గోల్కొండ రాజు కాపుల కుటుంబాలను దారుణమైన శిక్షలకు గురిచేసేవారు. అక్కన్న మాదన్నలు గోల్కొండ నవాబుకి మంత్రులుగా వచ్చినప్పుడు వారు పన్నుల విధింపులో మార్పు తెచ్చి వ్యవసాయదారుల బాధలను తప్పించారు. వారు భూమి పన్నును తీసివేసి, పండిన పంటలో నాల్గవ వంతుని పన్నుగా కట్టమన్నారు.

ఆనాడు తెలుగునాట చెలామణిలో ఉన్న నాణెములు.

వరహా (పగోడా) : 22 కేరట్ల బంగారం 3.37 గ్రాముల బరువు

వరహా (16 పణములు): 3.5 మొగలాయి రూపాయిలతో సమానం

పణము (ఫనమ్) : 8 గాని 9 నెవెల్సు

నెమలి నాణెము (నెవెల్): 4 గాని 5 తారకాసులు

తారకాసు (టార్ కేష్) : 4 కాసులు (రాగి కోయిన్ నక్షత్రాలతో)

కాసు (కేష్): రాగితో చెయ్యబడిన కాసునాణెము

నాటి నాణాల పేర్లు తెలుగులో ఉన్నవాటిని పాశ్చాత్య భాషల్లో పైన ఉదహరించినట్లు వ్రాసుకున్నారు. నెమలి(నెవల)నాణెం ఎక్కువరోజులు వాడుకలో ఉన్నట్లు లేదు. వరహా నాణెంపై గుడిబొమ్మ ఉండుటవలన, దాన్ని 'పగోడా' అన్నారు. ధనికుల వివాహ శుభసమయాల్లో బ్రాహ్మణులకు సంభావన ఒక వరహా ఇచ్చేవారు. రాగి ధరను బట్టి బంగారు నాణెములకు ఎన్ని రాగి నాణెములు రావాలో లెక్క కట్టేవారు.

భూమి సర్వేలెక్కలకు, పన్నుల లెక్కలకు, భూమి పన్ను వసూలుకి హిందువులను ముఖ్యంగా బ్రాహ్మణులను నియమించేవారు. సైనికులుగా, ప్రభుత్వాధికారులకు సహాయకులుగా, రైతులుగా కాపువారు పనిచేసేవారు. మిగిలిన కులాలవారు వారి వృత్తులను తండ్రులు వారి పుత్రులకు నేర్పేవారు.

ఆనాటి తెలుగుసీమలో విపణి వీధిలో ధరలు.

బియ్యం ఇరవై మణుగులు (218 కిలో): ఒకటిన్నర వరహాలు

గోధుమలు ఇరవై మణుగులు : మూడు వరహాలు

వెన్న వీశ (3 పౌన్లు) : ఒక పణము

ఒక కోడి: 6 నుండి 8 తారకాసులు

80 కోడి గుడ్లు : ఒకపణము

80 నారింజ పళ్లు : ఒక పణము

డచ్ వర్తకులు, ఆంగ్లవర్తకులు తమ దగ్గర పనిచేసిన వడ్రంగులకు నెలకు ఒక వరహా, వడ్రంగులకూలీలకు నెలకు ఆరు పణములు జీతం ఇచ్చేవారు. గోల్కొండరాజుల పాలనలో మహమ్మదీయు లందరికి నవాబుగారు నెలజీతాల ఏర్పరచినారు. పార్శీవారికి పెద్దపదవులు, సుంకంలేని ఎగుమతి దిగుమతి వ్యాపారానికి వడ్డీలేని సొమ్ము పెట్టుబడిగా ఇచ్చేవారు.

గోల్కొండ రాజ్యంలో వజ్రాలు దొరికేవి. మచిలీ పట్నానికి ఉత్తరదిశలో ఉన్న నరసాపురములో, కృష్ణానది చేరువన ఉన్న కొండల్లో "కొల్లూరు" అన్న గ్రామంలో వజ్రాలగనులు ఉండేవి. మొగల్ రాజుకు భయపడి క్రీ.శ. 1622 సంవత్సరంలో వజ్రాల గనులను గోల్కొండ నవాబు మూయించి వేశారు.

ఆనాటి తెలుగు ప్రజలు నీతిగా బ్రతికేవారని, హత్యలు దోపిడీలు లేవని పాశ్చాత్యులు వ్రాశారు. ఎవరైతే భూమి పన్ను చెల్లించలేదో ఆ జమిందారుని ఏనుగుల కాళ్ళతో తొక్కించి చంపేవారు లేదా కాళ్ళ పైన, వీపుపైన కర్రతో బాది చంపేవారు. నవాబుగారు ప్రతి సంవత్సరం జూలై నెలలో జిల్లాలను వేలం పాట పాడేవారు. ఎవరైతే ఎక్కువ పన్ను జిల్లా మొత్తానికి కడతామని ముందుకు వస్తారో వారికి జమిందార్ బిరుదు ఇచ్చి పన్నులు వసూలు చేసే అధికారం ఇచ్చేవారు. జిల్లాలోని భూములను రైతులకు ఏకసాలు కౌలుకు జమిందారు ఇచ్చేవారు. భూమి పన్నులను నిర్దాక్షిణ్యంగా వసూలు చేసేవారు.

కొన్ని పాత ఆచారాలు కాలగర్భంలో కలిసి పోయాయి. సతీ సహగమనం, దేవదాసీలు, భోగంవృత్తి, బాల్య వివాహాలు ప్రభుత్వాధికారుల జోక్యంతో కాలక్రమేనా తగ్గిపోయాయి. ప్రజలనుండి బలవంతంగా పన్నులు వసూలు చేయటం, లంచాలు ప్రభుత్వాధికారులు తీసుకోవటం, మంత్రులు అధికారాన్ని పలుకుబడిని ఉపయోగించి స్వంత ఆస్తులను పెంచుకోవటం ఆనాటి గోల్కొండ నవాబుల రాజ్యంలోను, ఈనాటి ప్రజాస్వామ్యంలో ఒకే పద్ధతిని జరిగిందంటే ఆశ్చర్యమే.

సమృద్ధిగా పంటలు పండే దేశంతో, వజ్రాలు, బంగారు నాణెములు దొరికే దేశంతో, శాంతి కాముకులు, సౌమ్యులయిన ప్రజలున్న దేశంతో వ్యాపారం చెయ్యాలని ఎవరికి ఉండదు?

సఖి | జి.జాషువ | అనువాదం : పి.వి.జి.

# Companion

**G.Jashuva**

**Translation: P.V.G.**

Padma bhushana, Kalaprapoorna, Navayuga Kavichakravarti are some of the titles with which the Telugu literary world addresses the poet, **Gurram Jashuva**. Born hundred years ago, he became the symbol of courage and perseverance through his lyrical poetry. This year centennial celebrations took place in India to honor him and his contributions.

తూరుపు తెల్లవాఱినది; తోయజబంధుఁడు నీదు చూపులం
కూరము దొంగిలించు ననుకొందును; ముందుఁబరిగ్రహించునా
చారము నాది; మేల్కొనుము; చల్లని గాడ్పులు నిద్రలేచి సం
చారము చేయుచున్నవి, ప్రసన్నములై మనకోస; మంగనా!

Dawn in the east: that friend of lotuses, the Sun might
Steal your budding looks; But I should be the first
As tradition goes ; wake up dear; up and about
Are cool breezes, just for our sake, with great delight.

ఱెప్పలు వాల్చుకాలమును రేల ఘటించెడు నిద్రవేళ, నీ
యొప్పున కప్పగించుట కయో! ప్రతిబంధక మయ్యెనంచు నే
నెప్పుడు గుందుచుందును సఖీ! గతియించిన ఱెప్పపాటులో
నిప్పటి నీ విలాస మొక యించుక లేఁతగదా! వయస్సునన్

When at night in sleep your eyelids are closed
May be to add a touch of beauty , I always felt hurt
Thinking they are obstacles, dear! Even in the moment
Just past, fresh ,with youth, is your graceful movement.

కాలముముందుఁ జిక్కునని కన్నులు మూసివచించుచుండు మూ
ర్ఖాళి; యెవండు వ్రాసియిడు నయ్యది యేరికి భుక్తమౌనో? వ్యా
లోలములైన దేహములతో సుఖముండదు ముందు; నర్థచం
ద్రాళిక? వ్రక్కలింతు హృదయంబున నీ హృదయంబుఁ జేర్పవే!

That future would give them time ignorant hope in blindness
Who creates what and who enjoys? no future guarantee of happiness
For these physical bodies subject to change ; With mine
That is suffering, join your heart, O dear, beautiful as a half moon

రేపను మాటలో మన శరీరము సంశయ మన్న యర్థమున్
గాఁపురమున్న: దీ దినమునం గడచన్న దసంశయంబు; చా
నా! పరపుష్టినందు ప్రణయంబును దూరము సేసికొన్నచో
పాపమొ! పుణ్యమో! యెఱుగవచ్చునె? ఖేదము రాజ్యమేలెడిన్

The thought of our body 's doubtful nature rests hidden
In the word 'tomorrow'; life may not see the end of this day
Distancing from deep fulfilling love, is it sin or merit?
Can we ever find out? Distress rules the world.

పాలకులైన ప్రపంచ విభవంబును జుఱ్ఱిన గొప్పవారి గో
రీ లవిగో శ్మశానమునఁ బ్రేయసి! వారి ప్రశంస లెల్లని
ర్మూలము లయ్యె; బొంది విడిపోవకముందు సుఖించువారిదే
మేలనుకొందుఁ గాలము; గమింతము రమ్ము, కవుగిలింతలన్

Tombs of great many rulers of world fame are
My love, here in this cemetary! All their glories
Perished; enjoying before leaving these bodies is
Surely time well-spent; let us embrace and love

తాళుము తాళు మం చొకవిధంబు నూఱటపుచ్చఁ జూతు వె
న్నాళులు తాళుమందు? మనంబులు చేరువయైనమీఁద నీ
కాలవిలంబనంబు నరకంబుగదా సఖీ! కీలుగంటలోఁ
బూలు సుగంధముందొరగిపోయిన, ముద్దునఁ దీపి నిల్చునే!

Asking me to wait and see, you try to console me,
But how long is the wait ? once the minds are shared
Delay is hell, my dear; when flowers lose in a wink
Their sweet frgrance, would sweetness persist in a kiss?

కేవల రత్నకాంతులను గేరెడు నీ జిగిమోవి గిన్నెలో
నీవఱకే మరందరస మించుక యంచులు దాఁటుచుండె, న
య్యో! వనితా! తదీయలవ మొల్కిన నేను సహింపజాల, నా
భావము దోసిలొగ్గెడిని బండిననవ్వన నందజేయవే

The sweet juices of love overflow from the goblet
Of your face that sparkles like diamonds my dear
I cannot bear their spilling over; my thoughts shall
Collect in cupped hands, share your happy smiles.

హృదయము శాంతిలేని బ్రతుకెందుల; కూఱటఁ జెందుమంచుఁ బ
ల్కుదు రపవర్గవాదులు, తలోదరి; లాభము గానరాదు; నీ
పెదవులనుండి చిందివడు పిన్నని నవ్వును దేనెమాటతో
మెదిపిన భుక్తి పాత్రము సమీపము సేయుము; కోడి కూసెడిన్!

Why live with no peace of mind? They ask me
To stay calm, but I see no use: Bring close to me
The plate, full of smiles flowing down from your lips
Your sweet words, for my dinner; the rooster is up!

కామిని! కౌతుకంబనెడు గ్రంథము నేఁటికిఁ బూర్తియైన దే
మో! మన కెల్లి పైఁబడగ నున్నది దీర్ఘవిచారమో! గృహా
రామము పూచియున్నది; కరంబున నున్న పసిండి వీణతో
బ్రేమరహస్యముల్ పలుకవే! కడకన్నుల మ్రొక్కులిచ్చుచున్

May be writing of the book of joy came to finish,
Deep sorrow about to overtake us! garden is lush
With flowers . On the golden veena in your hands
Play the secrets of love! shower me with sweet looks

# Syllables of Sky

I am proud to introduce ( not review, at this time!) to you all, a recently published book : **"Syllables of Sky" ( Oxford University Press, Delhi 1995) edited by Prof. David Shulman of the Hebrew University**. Shulman is Professor of Indian Studies and Comparative Religion and has to his credit books such as Tamil Temple Myths(1980), The King and the Clown in the South Indian Myth and Poetry (1985), etc., to name a few, and a number of scholarly papers on South Indian literatures and Dravidian philology. **What makes this book special?** First: This collection of original essays by outstanding scholars of south India, introduces the work of **Velcheru Narayana Rao**, `who has revolutionized our understanding of the classical literary culture of that region.' Secondly, the topics in the book, perhaps for the first time present the `Andhra-centric' vision of south India, which ` in itself an indication of the fertilizing impact Narayana Rao's work has had on various disciplines of South Asian studies.' Finally, the essays in the book ( with the exception of A. K. Ramanujan's interpretive study of a Kannada tale, posthumously published) were specially written by scholars of South Asian Studies from across the world in honour of Velcheru Narayana Rao. That should make all of us proud; especially me, for having Narayana Rao as a friend and mentor for over forty years.

The book is divided into four sections: South Indian Folklore and Literary Theory, Classical Literature, Anthropology/Religion, and South Indian History and History of Art. Shulman writes the opening essay. A beautiful one indeed! It is an affectionate biography, emphasizing the intellectual evolution of Narayana Rao as an outstanding scholar of south Asian studies. It is very aptly titled; `Toward a New Indian Poetics: Velcheru Narayana Rao and the Structure of Literary Revolutions.' It is probably not out of place to remind that Narayana Rao's seminal thesis work (1978), now a must-study for postgraduate students in Telugu literature, was entitled, " Telugulo Kavitaa Viplavaala Swaroopam."

An essay by Wendy Doniger, Professor of History of Religions at the University of Chicago entitled " The Criteria of Identity in a Telugu Myth of Sexual Masquerade," topped of by ` the most delightful tale' of Rambha-Na!akuubara (Pingali Surana's Kalaa Poornodayam) as narrated to her by Narayana Rao. She ends her essay with an affectionate note: I would recognize Narayana Rao anywhere, anytime, by the stories he knows.

Shulman's scholarly piece on Manucaritra, (in the essay entitled 'First Man, First Mother: Telugu Humanism in the Age of Krishnadevaraaya') the beautiful re-rendering of the Varudhini- Pravara, the birth of the Manus, etc., are expertly done. Shulman makes an interesting study of Peddana's treatment of the need for the `wholly human Brahmin Pravara, a kind of spiritual alter ego whose presence is critical to the anthropogony.'

Narayana Rao's suggestion that `one of the distinguishing features of Bhakti literature is that the author supplies only half of what is said and the audience must supply the other half,' has intrigued Professor George Hart ( University of California, Berkeley) and prompted him to research on the `general attempt of the classical Indian authors to distance themselves from what they write.' He presents an essay in thvolume, entitled ` Archetypes in Classical Indian Literature and Beyond.'

David Knipe of the University of Wisconsin makes an interesting study of the planet Saturn ( Sani) in the Southeast Indian folklore. The meat for the work was obtained during Knipe's travels in Eat Godavari District. He talks about Sani, Sani Dosha, ( including the so-called yelinati Sani, as the Telugus say). Being a scholar of some repute in vedic traditions and traditional medicine, his essay makes a delightful reading for us, who are mostly `techies,' treading into deeper realms arts & literature.

There is an essay by Bh. Krishnamurti, former vice-chancellor of University of Hyderabad and one of the world's foremost Dravidian linguists, entitled " Shift of Authority in Written and Oral Texts: The Case of Telugu," and a very intriguing study of Animal-Husband Tales from India by Stuart Blackburn of the University of London. A very warm and interesting study on the female rulership, particularly centering on Rudramadevi, the Female King is by Cynthia Talbot of the Northern Arizona University. It was alleged in the introduction that she has been influenced by Narayana Rao's ` powers of persuasion' to focus her studies on medieval Andhra, although she came to Madison to do research on some aspect of North Indian History. Phillip Wagoner of the Wesleyan University, who studied Telugu with Narayana Rao, wrote an essay on the temple architecture in Andhra from the Kakatiya period. Sanjay Subrahmanyam of the Delhi School of Economics contributed an articleon the Tirumalai-Tirupathi Temple. Don Handelman, an anthropology professor at the Hebrew University contributed an essay on `Gangamma's visit' to Tirupathi. Gangamma, it seems, is spoken of as the sister of our famous wealthy Lord Venkatesvara of Tirupathi. Joyce Flueckiger of the Emory University, Atlanta has a very interesting essay on a female muslim healer from Hyderabad. Paula Richman of Oberlin College wrote on the `shared poetic conventions among Tamil religious communiti es.

The choice for the title of the book is derived from the poem `Suraveethi likhitaksharambulu'-- syllables inscribed on the sky -- in Dhuurjati's KaalahastheeswaraSathakam, -- which Narayana Rao and Hank Heifetz ( University of California Press, Berkeley 1987) have translated into English.

This book is a great tribute to a great but very unassuming scholar, in deed!

**- - Veluri Venkateswara Rao**

# హైదరాబాదు లేఖ - డిసెంబరు-95

శ్రీలంకలో సైన్యం ఎల్.టి.టి.యి. స్థావరాలను నిర్మూలించి జాఫ్నాను స్వాధీనం చేసుకుంది. శివసేన నాయకుడు బాల్ థాకరే తమిళులను సమర్థించాడు. కాశ్మీర్ ఎన్నికలు వివాదంగా మారింది. విద్రోహచర్యలవల్ల గౌతమి ఎక్స్‌ప్రెస్‌కు హైదరాబాదు సమీపంలో ప్రమాదం జరిగింది. నవంబరులో మళ్ళీ మరో తుఫానువచ్చి శ్రీకాకుళం జిల్లాలో భీభత్సాన్ని సృష్టించింది. అమెరికాలో బడ్జెట్‌సంక్షోభం - సమ్మెలప్రభావం ఇండియాలో అమెరికన్ కన్సొలేట్లపైన పడి వీసాలు ఇన్నడం ఆగిపోవడమో, జాప్యం చేయడమో అయింది.

హైదరాబాదులో తొమ్మిదవ ప్రపంచబాలల చలనచిత్రోత్సవం జరిగింది.దాదాపు 30 దేశాలనుండి 150 బాలలచిత్రాలు ఈ ఉత్సవంతో ప్రదర్శించారు. జయప్రద, జయబచ్చన్‌వంటి వారెందరో పాల్గొన్నారు. ప్రజాగాయకుడు గద్దర్‌ను అవినీతి ఆరోపణలపై పీపుల్స్‌వార్ పక్షంనుండి బహిష్కరించారు. బొంబాయిలో జరిగిన బి.జె.పి. సమావేశంలో ఎల్.కె.అద్వానీ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైనారు. కాశ్మీర్‌లో ఎన్నికలు జరుపవలెననే కాంగ్రెసు ప్రతిపాదనను ఎన్నికల శంఘం తిరస్కరించింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ రద్దు అయింది. లోక్‌సభతో పాటు దీనికీ మళ్ళీ ఎన్నికలు జరుపుతారు. దీపావళి మరునాడు సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించింది. దీని ఫలితాలపై జ్యోతిష్కులు తీవ్రమైన ప్రకటనలు చేస్తున్నారు. సరే! ఏమవుతుందో వేచిచూద్దాం!!

నగరంలో నీటికొఱత తీరింది. ప్రతిదినం గంటసేపు నీళ్ళు వదులుతున్నారు. (ఇంతకుముందు దినంవిడిచి దినం వదిలారు.) ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు అమెరికా తెలుగువెలుగుల కథ హైదరాబాదు ఇంగ్లీషు పత్రికలలో చాలా ప్రముఖంగా వచ్చింది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆలూరు జగదీశప్రసాద్‌ను బోస్టన్‌లో అరెస్టుచేశారు. కోలు సుబ్రహ్మణ్యం, వేమూరి భాస్కరరెడ్డి, అమెరికా రహస్య సాంకేతిక నైపుణ్యాలను దొంగిలిస్తుండగా పట్టుబడిన విషయం వెలుగు లోనికి వచ్చింది. స్వదేశం వదిలివెళ్ళిన తెలుగువారు మాతృదేశానికి అపకీర్తితెచ్చే పనులు చేయడం న్యాయమా? అమెరికా భారదీయులకు ద్వంద్వసభ్యత్వం ఇచ్చే ప్రసక్తిలేదని, కాకుంటే ఆరెంజ్ కార్డ్ ఇచ్చేవిషయమై ఆలోచిస్తామని ప్రధాని పి.వి. ప్రకటించారు. న్యూజెర్సీనుండి వచ్చిన ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ లోక నారాయణరెడ్డి హైదరాబదులో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రముఖ గురువు శ్రీ త్రిదండి చినజియ్యర్ స్వామీజీ గీతాస్రవంతి భక్తి ప్రసంగాలు నగరంలో చేశారు. దూరదర్శన్‌కేంద్రం సమీపంలోని రామంతపురంలో, వీణాపాణి లక్ష్మీకృష్ణ జరిపిన సంగీతకచ్చేరి రసజ్ఞులను అలరించింది. పాడుతూ వీణ వాయించడం ఈమె ప్రత్యేకత. విశ్వయోగి విశ్వంజీగారి ఆశీస్సులతో విశ్వవాణి మ్యూజిక్ స్కూల్ నడుపుతన్నది - రవీంద్ర భారతిలో జరిగిన చిన్నారి స్మితమాధవ్ నృత్యం అలరించింది. ఈమె సుప్రసిద్ధ భరతనాట్యగురు రాజేశ్వరీ సాయిలాథ్ గారి శిష్యురాలు. లోగడ రాజేశ్వరిగారు తమ నటరాజాలయ సంస్థపక్షాన రసవత్తరమైన నృత్యరూపకాలు సమర్పించారు. రాజేశ్వరి స్వయంగా ప్రముఖ నర్తకి. బాపు దర్శకత్వం వహించిన రాంబంటు చిత్రం ఘోర పరాజయం పొందటంతో ఉత్తమ అభిరుచిగల చలనచిత్రాలు నిర్మించడానికి నిర్మాతలు ముందుకు రావడానికి సాహసించడంలేదు.

రాజ్యసభ సభ్యుడు ప్రగడ కోటయ్య అస్తమించారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి చల్లా కొండయ్య, ప్రముఖ జర్నలిష్టు, ప్రచురణకర్త ఉప్పులూరి కాళిదాసు, హాస్యనటుడు అప్పారావు, ప్రముఖ రాజకీయవేత్త పి.వి.జి.రాజు (విజయనగరం మాజీ మహారాజా), సుప్రసిద్ధ రచయిత మద్దిపట్లసూరి కన్నుమూశారు.

ఉష కిడాంబి ఫౌండేషన్ (న్యూజెర్సీ), శాంతి ఫౌండేషన్ (చికాగో)ల సహకారంతో వంశీసంస్థవారు కీ.శే.ఎ.యం.రాజా జయంతిని పురస్కరించుకొని సంగీత విభావరిని నిర్వహించారు. అందులో కుమారి యం.వి. రమణకుమారి ప్రధాన పాత్ర నిర్వహించింది. ఈమె స్థానిక స్టేట్‌బ్యాంక్ ఉద్యోగిని. మధురగాయని. ఆశ్టన్, టెక్సాస్‌నుండి వచ్చిన కొలిచాల సురేష తెలుగుజ్యోతి సాహిత్యపు విలువలలో అమెరికాలోని అన్ని తెలుగుపత్రికలలోనూ నెంబర్ వన్ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరును పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంగానూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం పేరును ఎన్.జి.రంగా విశ్వవిదాయాలయంగానూ మర్చారు. పుట్టపర్తిలో శ్రీ సత్యసాయిబాబా 70వ జన్మదినోత్సవాలు చాల వైభవంగా జరిగాయి. దేశవిదేశాలనుండి లక్షలసంఖ్యలో భక్తులు విచ్చేశారు. అనంతపురం జిల్లా మొత్తానికి మంచినీరు సరఫరా చేసే పథకానికి బాబా వందల కోట్లరూపాయలు వెచ్చించి ఆరునెలలలో పని పూర్తి చేయించడం ప్రపంచంలోనే ఒక రికార్డు. (ప్రభుత్వమైతే కనీసం మూడు సంవత్సరాలు తీసుకుంటుందని అంచనావేశారు.)

దేశమంతా ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులు ఇచ్చే పథకం ప్రాంభమైంది. లోక్‌సభ ఎన్నికలు ఫిబ్రవరి-ఏప్రిల్ నెలలమధ్య జరుగగలవని అనుకుంటున్నారు -ఈసారి ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాదని రాజనీతిజ్ఞుల అంచనా! తాజావార్త! బొంబాయి పేరు ముంబాయి, ఔరంగాబాదు, శంభాజీనగర్, విజయనగరం, పివిజి జిల్లాగా మార్చారు.

మిగిలిన విశేషాలు వచ్చేనెల-అందాకా శలవు-

**--మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి.**

2-2-647/ 132- Central Excise Colony, Hyderabad 500 013 (AP), India, P: 761 4668.


**Peter Santhosh Kollory**

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.

# Sri Viswanatha Satyanarayana

## Reminiscences by G.Gurunadham

I hail from Machilipatnam. My father Somasundaram was a colleague and a contemporary of *Sri* Viswanatha Satyanarayana at Hindu College of Machilipatnam from 1929 to 1931. I was told that at the time of my father's wedding, Sri Satyanarayana *garu* wrote a *kalyana haram* - a garland of benedictory poems. A framed copy of the manuscript of the poem was later presented to my father. Through my father I learned several incidents relating to *Sri* Viswanatha.

During the period of composing his magnum opus *Srimad Ramayana Kalpa Vriksham*, he occasionally used to read out portions for the benefit of the lay and learned at *Sankara Matham* in Godugupeta, Machilipatnam. Satyanarayana *garu* did these readings in a rather condescending way (not expecting any appreciation!) as he was quite sure of his talent and scholarship. When Satyanarayana *garu* recited on particular stanza, my father was quite touched by the elegance of the poetic rendition and seems to have exclaimed quite involuntarily, "what a wonderful structure!" *Kavi Samrat* (who expects perfect silence from the audience during such sessions since approbation by the public is taken for granted by him!) seems to have been disturbed by these words of unexpected praise. He looked in the direction from which these eulogizing remarks came with annoyance. But having recognized the source of the remarks, his countenance changed to a mobile smile and he said: "Oh! it is you!" , with the tone of his voice suggesting, "its is all right, if it is you!"

In 1950, He came to deliver an address at the Hindu college during Andhra week celebrations. He started his speech with the inquiry, "I would like to know whether your library has a copy of *Kinnera Sani Patalu*. This is a lyrical composition of Sri Satyanarayana *garu* with a fable woven around the meandering rivulet Kinnera. The principal *Sri* Mantravadi Gourinatha Sastry turned toward the librarian, Sri. O. Narayana Murty, with the intention of seeking an answer. Even before any response, *Sri* Satyanarayana *garu* himself had said, "it will not be there, I know!" Then, he turned around and further asked whether Tagore's collection of poems, Geetanjali, was stocked in the library collection. Even as the librarian was preparing to answer, *Sri* Viswanatha observed: "you do not have to inquire. It will definitely be there, you can be sure. Why? Because Tagore won the Nobel Prize! If only someone translates *Kinnera Sani Patalu* into English that will also qualify a Nobel Prize in literature!" So went that day's address.

In 1973, Andhra Mahasabha of Bombay arranged a function to honor the Poet Laureate of Andhra Pradesh. They have organized a *Kavi Sammelanam*. I was fortunate to be given an opportunity to felicitate the *Kavi Samrat* at that occasion. During his remarks, Sri Viswanatha in his characteristic way, declared that he belonged to the class of Dandi and Bhavabhuti, the great Sanskrit poets of the yore. He said that his stature ranks on a par with these giants. It is in this context, the organizers of the *Sanmana Sabha* announced that Sri Viswanatha's Sanskrit manuscript, *Gupta Pasupatam*, would be published by the *Andhra Mahasabha.*

On this occasion, Satyanarayana *garu* was invited by my cousin, Vivekanada, for lunch, at his residence in Matunga. Sri Satyanarayana *garu* initially tried to find an excuse and duck the invitation. As my cousin prevailed by invoking his connections to our ancestral home in Godugupeta, *Sri* Viswanatha gave in finally, yet reluctantly. When the lunch was served, quietly Viswanatha took out his own stock of bottles containing salt and red chili powder and he added both the condiments to the food served, quite liberally, to suit his taste! In this context, I am reminded of an incident at the time of the Republic Day celebrations in 1970, a newspaper reporter got the scoop that *Sri* Viswanatha was to receive the *Padma Bhushan.* He approached Viswnatha with the hot news, only to be rebuked with the pungent remark, "instead of this award, if only government of India had brought down the sky-rocketing prices of red chilies used in pickles, it would make me happy!" Such is the hot stuff he is made of.

**[Editor's Note:** *Dr. G. Gurunadham is a retired professor of Physics (Lasers and Spectroscopy) from the Indian Institute of Technology, Bombay. He now lives in Lenexa, KA.*]



# Some Questions Asked by Youth
# Do You have Answers??????

(WHEN WE RECEIVED THE FOLLOWING QUESTIONS WE FELT THAT THEY ARE INTERESTING QUESTIONS ASKED BY EVERY YOUTH. THE FIRST GENERATION MAY FIND IT DIFFICULT TO ANSWER THEM AS THEY ABANDONED THEIR MOTHER LAND FOR OPPORTUNITIES AND DID NOT HAVE ENOUGH TIME TO FIND OUT ABOUT THEMSELVES. BACK HOME, WE NEVER PUT THESE QUESTIONS TO THEIR PARENTS AND TRIED TO SEEK ANSWERS AS THEY "FOLLOWED THE CROWD". BUT THE CROWD HERE IS DIFFERENT. MAY BE THE ANSWERS SHOULD COME FROM THE ADULT YOUTHS WHO WERE BROUGHT UP HERE AND MARRIED SPOUSES OF THEIR CHOICE. WE INVITE THEIR EXPERIENCES BECAUSE THEY MAY HELP THE OTHERS. WE WILL KEEP THE NAME CONFIDENTIAL ON REQUEST, BUT THE EDITOR SHOULD KNOW THE NAMES. YOUR COOPERATION AND HELP WILL BE APPRECIATED..........................................EDITOR)

1. Can one tell me and explain why I should marry a Telugu from xxx caste?

   Can any explain to me why you (parents) want us to marry a Telugu from your caste?

   *We asked the same questions to our parents. The answers we received are evasive and unclear.*

2. Can you explain to us who are Telugus?

   How are they different from Gujarathis or Tamil speaking Indians?

   The state in India and language of parents are not important to us as they are for you. Are there any differences apart from the language and good habits of the parents?

   How and why the caste and language are important to you? Can you explain how they affect our lives in this country?

   How is it going to make a difference to you if we marry American or another second generation from different caste and language?

   *The answers we received are "mana samskruthi " and "mana culture" and evasive answers.*

3. What is our culture? If we are different from Tamils what is the difference?

   How are we different from other Indians (except language and food habits of parents)??

   Will the caste and language of the parents affect the behavior and personality of a second generation Indian boy or girl?

   We are not going to eat pachchadi or avakai everyday like you. We communicate in English. If so, are your habits and language important to us?

   *Can You please explain?*

4. What is caste? How and why the caste of parents is important consideration in our marriages?

   Do caste and language make a difference in raising a second generation boy or girl? If not, what difference it makes to marry between different castes and different language-speakers?

5. Why all the matrimonial advertisements specify caste? Why is it important to us , the second generation?

   When we are all different from European Americans, African Americans, Oriental Americans, why is that all matrimonial advertisements specify, Doctors preferred, fair etc.?

6. Our observations of Telugus in general are: For their height, both sexes are over weight, eat gongura pickle, reddish fiery avakai and drink spicy brown liquid called Charu, once every three months attend Telugu Association meetings, sit in groups and gossip when the program is going on. These meetings give an opportunity for the ladies to bring out costly sarees from the closets and put on expensive jewelry. Most Telugus say that the telugu movies are boring but continue to watch them. All Telugus have solutions for problems of India and population control, but never seem to interpret or implement their ideas! They are genetically abnormal as they cannot get together.

   *Are we correct in our analysis?* - **Anonymous**

---

■ సినిమా

"ఏమండీ పక్కింటి సావిత్రి సినిమాకి వెళ్ళిందండీ. మనమూ వెళదాం" అంది గారంగా భార్య.

"ఇద్దరితో ఒకేసారి ఎలా వెళ్ళేది" అంటూ నాలిక కరుచుకున్నాడు భర్త.

– ఎం. శ్రీనివాసరావు, లక్ష్మీపురం

# మెఱుపులు: యుద్ధసామగ్రి

వేమూరి వేంకటరామనాథం, Piscataway, NJ

నా మెఱుపులు ప్రతి నెల శ్రద్ధతో గమనిస్తున్నవారికి, సంస్కృతి పరంగా తళుక్కుమనే మెఱుపులలో ఈ శీర్షిక ఉఱుములా ధ్వనించవచ్చును. నాకే కొంత అనుమానం వేసింది. అయినా ఈ మధ్య (సెప్టెంబరులో) సంభవించిన ఒక అంతర్జాతీయ నిర్ణయంలో, పైకి సులభంగా గోచరించిన అంతరార్థం ఎంతో ఉన్నది అని నాకు తట్టి, అది ఎలా నిరూపించవచ్చునో చూపించవలెనన్న పరిశోధన- ఉత్సుకతో నన్నీ ఉఱుముకు తఱిమింది. పైని కన్పడే వెన్నెలక్రింద మసక మసకగా దాగి ఉండే పన్నుగడలు ఉంటాయి అన్న విశ్లేషణ, ఒక ముఖ్యమైన సంఘటన తావలంగా తీసికొని, విశదీకరించటమే నా ఉద్దేశం.

అమెరికన్ కాంగ్రెసువారు మన మెవ్వరము అనుకొనని తీర్మానం జారీ చేశారు. కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్‌కు అమెరికా ఈయనొల్లని యుద్ధ పరికరాలను ఇక ఈయవచ్చును అని. ఇన్ని యేండ్ల కారణం ఇప్వుడు తొలగినదా అని ఎవరైనా అడుగ వచ్చును. ఈ ప్రశ్నను వెంటాడటం నా వ్యాసానికి ముఖ్యం కాదు కనుక అది వదిలి వేస్తున్నాను.

అమెరికా ఇలాంటి హఠాత్-వాత్సల్యం పాకిస్తాన్‌కు చూపటం ధర్మమా, ఇండియా దీనిని గుఱించి ఏమి అనుకోవాలి, అన్నది కూడ రాజకీయంగా, అంతర్జాతీయ సంబంధాలరీతిని, బరువైన ప్రశ్నయే. అది కూడ వదిలి వేస్తున్నాను, ఎందుకంటే ఈ ఉఱుము పిడుగు కావచ్చును.

మఱొక మాట. ఈ వ్యాసం వ్రాసేది భారతీయుడు, అమెరికా పాకిస్తాన్‌కు ఏదో పక్షపాతం చూపించింది అన్న అంశంమీద, కోపంతోనో వేదనతోనో ఇది వ్రాయబడ్డది అన్న అపోహ ఎవరికీ వద్దు. నేను నిరూపించే ఫలితాల వరుస పాకిస్తాన్‌కు, ఇండియాకు సమానంగానే వర్తిస్తాయి. అసలు నా దృక్కోణం అది.

ఈ కాంగ్రెసు నిర్ణయం వల్లే సంభవించే మొదటి ఫలితం ఏమంటే సంతోషంతో కాదు ఆర్థిక కవితజ్ఞతతో - పాకిస్తాన్......యుద్ధ సామగ్రిని అమెరికానుండి కొంటుంది. పైగా, ఈ దయా దృక్పథం ఎన్నాళ్ళు నిలుస్తుందో ఎవరికెఱుక, అన్న సందేహంతో ఆ వాన వెలిసేలోపుగానే యుద్ధ పరికరాల ఉద్యానవనం గాదు మహారణ్యం ఎంత నిబిడంగా పెంపొందించకొనవచ్చునో, అంతగాను ప్రయత్నిస్తుంది పాకిస్తాన్. పాకిస్తానే కాదు ఆ పరిస్థితులలో ఏ దేశమైనా అలాగే వ్యవహరించగలదు.

ఈ ఉప్పెననెలా ఎదుర్కోవటమా అన్న ఆవేదనతో ప్రక్కనున్న దేశాలు, ముఖ్యంగా ఇండియా కూడ తమ ఆయుధ సంపత్తిని పెంపొందించుకొన ప్రయత్నిస్తాయి. మీరు సైనికాధ్యక్షుల పదవులలో ఉంటే మీరే యిది సబబే కాక, అవసరం అని అంటారు గదా. ఈ పరికరాలను నిజానికి ఉపయోగించే అవసరం రాకపోవచ్చును. అయినా సమర్థత కలిగి ఉండటం అన్నది రక్షణ పర్వంలో ప్రధాన ఛందస్సు- వచన కవిత్వమైనా సరే.

రెండవ ఫలితం - ఈ యుద్ధ సామగ్రిని కూర్చుకొనటంలో సైనిక భండారాలు నింపటంలో, ప్రభుత్వాల ధనాలు వెచ్చించ బడతాయి అధికంగా, వెనుకటి కంటె ఎక్కువగా, బహుశా నిరర్థకంగా ప్రభుత్వాలకైనా ధనం చెట్టు మీద మొలవదు గదా. కుబేరుడైనా దయ తలచి బంగారు నాణాలు ప్రభుత్వాల గల్లా పెట్టెలలోకి రాల్చడుగదా, వేంకటేశ్వర స్వామికే దుర్భరమైన వడ్డీకి తప్ప కానీ యీాయనివాడు!

క్రమంగా ప్రభుత్వాలు తమ ఇతర వ్యయాలను తగ్గించు కొనవలసి ఉంటుంది. మొట్టమొదటిగా దెబ్బతినేవి సాంఘిక వ్యయాలు, ఎందుకంటే స్కూళ్ళు మూసినా, స్కూలు భవనాలలో కరెంటు, నీరు, ఉపాధ్యాయులు లేకపోయినా గ్రామాలలో పెద్ద పట్టణాలలో కూడ వైద్యపు వసతులు, ఎక్సురేలు మొదలగునవి తగ్గినా, త్రాగేందుకు మంచి నీరు లేకపోయినా, కారు టైర్లు ధన్ ధన్‌మని చిల్లులు పడే రోడ్డు గుండాలు ఉన్నా ఏం ఫరవాలేదు. శాసన సభలలో మధ్యమధ్య ప్రతి పక్షాలు, ఎలక్షన్ల ముందు ప్రభుత్వ పక్షాలు కూడ కాస్త మ్రోత చేస్తాయి, అంతేగదా. పైగా ఐ.యం.ఎఫ్. వంటి అంతర్జాతీయ ఆర్థిక పోలీసు సంస్థలు కూడ ప్రభుత్వపు ఖర్చులు ఏవి, ఉద్యోగులు కాదు, రక్షణ సిబ్బంది కాదు సాంఘిక రంగాలు.

మూడవ ఫలితం - ప్రభుత్వం దగ్గఱ, అనగా దేశంలో మొత్తంమీద పెట్టుబడికి దోహదమీయగల ధననిధులు తఱిగి పోతూ వుంటాయి. కాని దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందవలెను గదా. పెట్టుబడులకోసం పరాయి దేశాలకు తిరగ వలసి వస్తుంది. విదేశీయులెవరైనా డాలరు మూటలతో దిగుతున్నారా అని అనుదినం విమానాశ్రయాల దగ్గఱ కాపు వేయవలసి వస్తుంది. ఇటీవల ప్రభా నీతి గడించిన ఎన్‌రాన్ విస్మయం కలిగించే ఒక తార్కాణం మాత్రమే. ఇండియా మంత్రులు ఉ॥ గుజరాత్ ప్రధాని, ఎన్.ఆర్.ఐ. పెట్టుబడులకోసం చేట పఱచుకు మధ్యేమధ్యే యీదేశం రావటం కూడ ఇందుకు నిదర్శనమే. విదేశ మూలధనం విదేశగుణాలు కల్గినదే, ఎన్.ఆర్.ఐ.ల దగ్గఱ నుండి అయినా పరాయి వారి దగ్గఱనుండి అయినా.

విదేశపు పెట్టుబడులకోసం పడవలసిన శ్రమ వాటికి ఈయవలసిన వసతులు, చిట్టచివఱకు వాటి నికరం ఖర్చుమట్టం, ఇవన్నీ ఆర్థిక విద్యార్థులకు చెప్పనక్కఱలేదు. వాటికోసం ఎలాపెనుగులాడ వలసి ఉంటుందో, ఆ త్రోవలలో ఎన్ని రకాల సందులు గొందులు ఉంటాయో అనుభవజ్ఞులకు పత్రికలను చూస్తూ ఉన్నవారికి నేను ప్రత్యేకంగా సూచించనక్కఱలేదు. ఇక్కడ గమనించ వలసిన అంశం ఏమంటే - ఆర్థిక కోణంలో దేశం కట్టుబడే వ్యయాలకు, కష్టనష్టాలకు మించిన నైతిక దుష్ఫలితాలు తటస్థించ వచ్చును. దీనికి తూర్పు యూరప్ మఱొక పెద్ద ప్రస్తుతకాలపు ఉదాహరణ. (ఈ విషయం నా మెఱుపులొక దానిలో విశదీకరించాను కొన్ని నెలల క్రిందట) ఈ విధంగా నైతిక తిరోగతి సంభవించటం మొదలు పెడితే దానిని పట్ట పగ్గాలు ఉండవు. 'తోటకూరనాడే...' అన్న తెలుగు సామెత మీకందఱకు గుర్తే అనుకుంటాను.

ఈ సందర్భంలో జర్మనీ జపాన్‌లు క్రిందటి నాలుగు శతాబ్దాలలో ఆర్థికంగా ఎంత బలిష్టమైన దేశాలయినాయో, ఇంగ్లండు అమెరికావంటి వారికే పోటీలలో దుష్ట స్వప్నాలు ప్రసాదిస్తున్నారో మన కందఱకు తెలిసిన విషయమే. వారి బల సముపార్జనకు ఒక ముఖ్య ప్రాతిపదిక, శాంతి ఒడంబడిక పుణ్యామా అని 'వారు మిలిటరీలను వృద్ధి చేయకూడదు' అన్న సూత్రం. ఉన్న ధననిధులన్నీ ఆర్థిక, సాంఘిక పునర్నిర్మాణానికోసము, పురోగమనానికి మాత్రమే వెచ్చించ గలిగారు. యుద్ధ పరికరాల మీద వ్యర్థమయ్యే వ్యయాలు ఎంత నిష్ఫలమైనవో ఇండియా పాకిస్తాన్‌ల ఉదాహరణలు చాలు స్పష్టం చేయటానికి.

నాల్గవ ఫలితం - పై క్రమంలో, అంతర్జాతీయ సంస్థల ప్రోద్బలంతో వెనుక బడ్డ దేశాలవారు త్వరగా అభివృద్ధి చెందటం కొసం రెండు ప్రత్యేక విధానాలు మిగతవాటితోపాటు అవలంబించ వలసి వస్తుంది. మొదటిది-- ప్రైవేటైజేషన్ అనగా ప్రభుత్వ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటు రంగానికి మార్చటం. ఇంకొకటి దేశంలో వలసినంతగా పెట్టుబడి నిధులు లేవు కాబట్టి విదేశ ద్రవ్యం కోసం గేలాం వేయటం. ఎఱకొలది చేప గదా. దీనిని విస్తరించవలసిన అవసరం లేదు. ఈ రెండు విధానాలకు గల ఒక ప్రభావం ప్రత్యేకంగా పేర్కొన వలసి ఉన్నది. విదేశ ద్రవ్యాలకు పెట్టుబడి అవకాశాలు విస్తరించటమే కాక, వాటికి దొరికే దక్షిణ కూడ ఆకర్షణీయంగా ఉండక తప్పదు. మిగత ఎన్నో ఇటు అటు వివరాలు అంటుంచి, ఈ పరిస్తితి క్రమంగా విదేశద్రవ్యం, ఫారిన్ ఎక్స్‌చేంజ్ సాలీనా ఎక్కువగా విదేశాల పరం అవుతుంది. పోనీ, అభివృద్ధి చెందుతున్నవి విద్యత్తు, రేవులు, రవాణాలు అయితే దేశానికి ఎన్నో విధాల అంగీకరించదగిన ప్రయోజనాలు ఉంటాయి. కాని, విదేశపు పెట్టుబడుల కోకకోలా, హాంబర్గర్లలో అయితే, నిజమయిన ప్రయోజనం స్వల్పం కావచ్చును దేశస్థాయిలో (నాకీ రెండు అంతగా ఇష్టం లేదని నేను ఇలా వ్రాశాననుకొనవద్దు. ఇవి చక్కగా

అనుభవించేవారు కూడా సావధానంగా, ఇండియా లేక పాకిస్తాన్ దృష్ట్యా, అక్కడి సగటు కొనుగోలు దారు వ్యక్తి కోణంనుండి కొంచెం తీరికగా ఆలోచించండి).

ఏటేటా బైటకు పోయే విదేశ ద్రవ్యాలను లాభాల రీత్యా ఇండియా లేక పాకిస్తాన్ ఎలా సంపాదిస్తుంది? ఒకటే నిశ్చయమైన ఖచ్చితమైన మార్గం – ఎగుమతులు భౌతికమైనవేకాక, అన్నా సమీకరించి దిగుమతుల కంటే ముఖ్యంగా భౌతిక ఇతరములు గుర్తు ఉంచుకోవాలి – ఎక్కువగా ఉండవలె. ఏదో ఒక ఏడేకాదు, ప్రతి సంవత్సరము. ఇది ఎంత నిస్పందేహంగా సాధ్యమో ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

ఈ వ్యాసం విదేశపు పెట్టుబడులను గుఱించి కాదు. కాని అక్కడ తేలాము. ఎందుకంటే అమెరికన్ కాంగ్రెసు వారి యుద్ధ సామగ్రి సంబంధమైన తీర్మానం యొక్క దీర్ఘ పరిణామాలను చిత్రించటంలో ఈ అంశం కొంతరఁకు ప్రస్తవించ వలసివచ్చింది.

ముగించేముందు కొన్ని ప్రశ్నలు సూచిస్తాను. అమెరికన్ కాంగ్రెసువారు తమ నిర్ణయం తీసికొనటంలో ఈ గొలుసు ఫలితాలను ఆలోచించారా? ఆలోచించియే అలా నిర్ణయించాలని నిర్ణయించారా? లేక అంతర్జాతీయ వ్యవహారాలలో వారికి ఉన్న అనుభవ పరిపక్వత ఇలాంటి నిర్ణయాన్ని సంభవం చేసిందా? వారిమీద పెట్టుబడిదారుల ప్రభావం ఏకొలదినైనా ఉన్నదా? (లాబీయింగు అనే అమెరికన్ అస్త్రంతో) అలాగే తమ ఆయుధ ఉత్పత్తి వ్యాపారాల బాగోగుల మీద మనస్సు ఉంచి అలా నిర్ణయించారా? ఈ ప్రశ్నకు సమాధానాలు మీ బుద్ధి సూక్ష్మతకు, విశ్లేషణ కౌశల్యానికి నిష్పాక్షికతకు తోస్తాయి. ఇది చదివేవారు ఇండియా వారైనా, పాకిస్తాన్ వారైనా, ప్రశ్నలు చాలావఱకు సమాధానాలు, ఒకటే కావచ్చును, కన్నులు పూర్తిగా తెఱచి చూస్తే..........****

## నేటి లోకం!

తల్లికడుపులో ఆకాశం
పసిపిల్లకి స్తన్యం శూన్యం!
ఆకలి కాళ్ళమీద ఖండాంతర క్షిపణులు
ప్రపంచనేతల కంచాల్లో తేళ్ళు!
పరమేష్ఠి మూడోకన్ను తెరిస్తే
వస్తుందో, లేదో ప్రళయం!
ఉన్న అణ్వస్త్రాలు వేలితేమాత్రం
భూమండలం సర్వం సహా బూడిద పర్వం!
వాగ్దానాల అంపశయ్యమీద
భీష్ముడు – సామాన్యుడు
ఎన్నికల రణరంగంలో మాత్రం
రాజకీయవాది – అర్జునుడు!
కత్తిని కౌగిలించిన మతతత్వం
ముసురేసిపోయింది మానవత్వం!
మావూళ్ళో గాంధీబొమ్మ నెత్తిన
మెడలుసాచి చూస్తున్న రాబందులు
అవినీతి నెత్తిన రాజమకుటం
అధర్మం చేతిలో రాజదండం

– దివాకర్ పేరి
*Fords, NJ*

## పాడలేని కోయిల – రామభద్ర డొక్కా

నా తీయని గొంతుకను యెప్పుడెతే,
ఆ అవకాశవాది కోకిలకు అరువుకిచ్చానో,
అప్పుడే అది నా స్వంతం కాదన్న
విషయం మరచిపోయాను.
అసలు ఆనాడే,
నన్ను నేనుగా గుర్తించడం,
నాకు నేనుగా విస్మరించాను..
ఈరోజు తెలివిమీరో, తెప్పరిల్లో,
యిన్నాళ్ళూ నాది కాని నాదాని కోసం పెనుగులాడాక,
అందినన్నాళ్ళూ వాడుకొని,
ఆ కోకిల నాగొంతుని నాకిస్తానన్న యీక్షణాన,

అది అరిగిపోయిందేమోనని అనుమానం,
ఆ అందం చెదిరి పోయిందేమోనని ఓ సందేహం,
ఆ మాధుర్యం కరిగి పోయిందేమోనని మరో సంశయం..

ఇన్నాళ్ళూ తన అవసరాలు తీర్చుకొందని
ఆ కోకిలని నిందించానే కాని,
తానే పని కట్టుకొని, నాగొంతుకొక కొత్తజీవం
పోసిందన్న విషయం గమనించనే లేదు.
నాలో నాకు తెలియని శక్తి వుందని ఎదుటివారు చెప్పినా
అర్థంచేసుకోలేని అవిటి వాడిని నేను..
ఎప్పటి లాగే ఆ కోయిల మరొక కొత్త గొంతును
వెదుకుతూ వెళ్ళిపోయింది.
అయినా,
తనది కాని వస్తువుతో తానెన్ని విజయాలు సాధించిందో,
గ్రహించి తెలియదంటున్న అహంకారిని,
కటిక నిజం కళ్ళముందు కనపడుతున్నా,
కాదు కాదంటున్న మూర్ఖుడిని,
సాధనకి మంచి వాయిద్యం కన్నా,
మనోవికాసం ముఖ్యమని ఆలశ్యంగానైనా
గ్రహించకుంటే, నేను ఖచ్చితంగా అపరాధినే..

ఇన్నాళ్ళూ నేనే గుర్తించని నాగొంతుకను,
యిప్పుడు సవరిస్తే మాత్రం,
యీలోకం ఆలకిస్తుందా ?
నామీదనాకు నమ్మకం పోయినప్పుడే,
నాదృష్టిలో నాకు గుర్తింపు పోయింది,
మరో కొత్త రాణింపు కోసం యిప్పుడు చేసే
యీ విఫలయత్నాన్ని మాత్రం,
యీ లోకం యెందుకు హర్షించాలి?
అవును..
అది గొంతు లేక, పాడలేని కోయిల అయితే,
నేను అసలు పాటే రాని కోయిలను..

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# దక్షిణ కేలిఫోర్నియా తెలుగు సంఘపు రజతోత్సవం: ఒక సమీక్ష - వేమూరి వేంకటేశ్వరరావు

తానా, ఆటాల వారి సమావేశాలు మనకి అలవాటయినవే. కాని ఒక స్థానిక సంఘం పెద్ద ఎత్తున, ఆర్భాటంగా వేడుకలు జరుపుకోవడం కొత్త. దరిదాపు అయిదు వందల పైచిలుకుతో ప్రాంగణం కలకలలాడుతూ కిటకిటలాడింది. ఈ సమావేశానికి లాసేంజిలిస్ శివార్లలో ఉన్న వాళ్లే కాకుండా, దేశ విదేశాలనుండి కూడా ఆహూతులు వచ్చేరు. చెప్పిన వేళకి ప్రజలు ఎవ్వరూ రాకపోవడం వల్ల మధ్యాహ్నం ఒంటి గంటకి కార్యక్రమం మొదలుపెట్ట లేక పోయినా, ఠంచనుగా అనుకున్నట్టు రాత్రి పది గంటలకి సమావేశం పూర్తి అయేటట్లు బిగుతుగా నడిపించేరు. సభాస్థలి చాలా బాగుండడంతో, మైకులు అల్లరి పెట్టకుండా పనిచేయడంతో కార్యక్రమం రయంతో నడచి రాణించింది.

ముఖ్య అతిథిగా శ్రీ ప్రేమసాగరరెడ్డి పురస్కారాలు అందుకున్నారు. దకెతె సంఘపు మాజీ అధ్యక్షులని అందరినీ కూడ సన్మానించేరు. ఉడతా భక్తిగా సంఘానికి సేవ చేసిన వారిని కూడా సన్మానించడం మరొక విశేషం. విజయవాడనుండి వచ్చిన పారిశ్రామిక వేత్త శ్రీ మాలినేని నారాయణ ప్రసాద్ గారు కొంతమంది ప్రముఖులకి జ్ఞాపికలని అందజేసి గౌరవించేరు.

ఈ కదంబ కార్యక్రమంలో పెద్ద రసాభాసులేవీ జరగలేదు. ముఖ్యంగా, మంది ఎక్కువ కాలేదు కనుక మజ్జిగ పలచబడలేదు. మజ్జిగంటే జ్ఞాపకం వచ్చింది, భోజనాలు పూర్తి అవకుండానే కేటరింగు కంపెనీ వాళ్ల గిన్నెలు ఖాళీ అయిపోయాయి. గంట వ్యవధిలో వంటలవారు ఆదరాబాదరా పదార్థాలు సరఫరా చేసి పేరు దక్కించుకున్నారు కానీ, తప్పులు ఎంచడంలో దిట్టని కనుక దిష్టిపిడతలా జరిగిన ఈ ఒక్క సంఘటననీ వేలెత్తి చూపక తప్పడం లేదు.

పోతే, సాంస్కృతిక కార్యక్రమం చక్కగా జరిగింది. శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాంతాలనుండి వచ్చిన బే ఏరియా తెలుగు సంఘం వారు ప్రదర్శించిన కార్యక్రమం అంతా దేదీప్యమానంగా మెరిసి పోయింది. షికాగోలో జరిగిన దశమ తానా సమావేశంలో మైకులు మొరాయించడం వల్ల ఈ బృందంవారి నాటకమే రసాభాసయింది. ఈడూరి రాజుగారి ఆధ్వర్యంలో జరిగిన పాటల కార్యక్రమం శ్రవణానంద భరితం. ఇద్దరు హిందుస్థానీ యువకులు పక్కవాయిద్యాలు పలికించి భాషాభేదం మనుష్యుల బుర్రల్లో ఉండేమోకాని సంగీతానికి లేదని నిరూపించేరు. చిన్నారి చిట్టిపాపలు చేసిన నృత్యాలన్నీ బాగా రక్తి కట్టి రాణించేయి.

మిగిలిన అంశాలు కూడ చాల బాగున్నాయి. చెప్పుకోతగ్గది శ్రీమతి విజ్జీ ప్రకాష్ బృందం ప్రదర్శించిన త్యాగరాజు జీవితం మీద నృత్యనాటకం. శ్రీ వెంపటి చినసత్యంగారి శ్రీనివాస కల్యాణం ఎంత బాగుందో ఇది కూడా అంత బాగుంది. త్యాగయ్య పాటలు చెవులు తుప్పు తీరేలా వినిపించేరు. మన దేశంలో సాహిత్య పోషణ, కళా పోషణ అంతంత మాత్రంగానే ఉన్న ఈ రోజులలో, వీటిని రక్షించ వలసిన గురుతర భాద్యత ఈ అమెరికాలో ఉన్న మన భుజస్కందాల మీదే ఉందేమోనని నా అనుమానం.

ఇంకా చెప్పుకోదగ్గ విశేషాలు. వంగూరి ఫౌండేషన్ వారు పెమ్మరాజు వేణుగోపాలరావు సంపాదకత్వంలో, వారి రెండవ కథానికల సంపుటాన్ని ఈ రజితోత్సవానికి అంకితం చేసి విడుదల చేసేరు. ఉత్తర అమెరికా కథకుల కథలనుండి ఏర్చి కూర్చిన సుమమాలిక ఈ కథామాలిక. తెలుగు దేశపు పత్రికలు బూతు సాహిత్యపు కల్మషంతో పిటపిటలాటుతూన్న ఈ రోజులలో, మంచి కథకి సరి అయిన స్థానం లేని ఈ రోజులలో, ఇటువంటి కథా సంకలనాలే శరణ్యం. ప్రతులు కావలసిన వారు సంపుటానికి పది డాలర్ల చొప్పున వంగూరి ఫౌండేషన్, P. O. Box 966, Stafford, TX 77497 కి విరాళం పంపి తెప్పించుకోవచ్చు.

ఇక పోతే సూవనీరు లేదా జ్ఞాపిక గురించి ఒక మాట. స్థానిక సమావేశానికి సూవనీరా అని ఆశ్చర్యపోకండి. ఇది అన్ని సూవనీర్ల వంటిదీ కాదు. ఇది ఇరవై అయిదు ఏండ్ల స్మృతుల మూట. అప్పుడు, ఇప్పుడు అనే ఇతివృత్తాన్ని ఆలంబనంగా చేసికొని అల్లిన విచిత్రమయిన ఛాయాచిత్ర చరిత్ర దీని ప్రత్యేకత. ఈ సూవనీరుని తానా అధ్యక్షులు శ్రీ దశరథరామరెడ్డి ఆవిష్కరించేరు. అయిదువందల ప్రతులే ముద్రించేరు కనుక ఎక్కువ ప్రతులు మిగలలేదు. కావలసిన వారు దకెతె సంఘం, 1605 Glen Oaks, Pasadena, CA 91105 కి పది డాలర్లు విరాళం పంపి తెప్పించుకోవచ్చు.

ఈ సమావేశానికి సారధ్యం వహించి అద్భుతంగా నడిపించిన ఘనత శ్రీమతి జొన్నలగెడ్డ రాధాశర్మ గారిది. ఉద్యోగాలు చేసి ఊళ్లు ఏల గలిగిన ప్రతీ ఆడదాని వెనకాతలా అర్థం చేసుకుని ప్రోత్సాహం ఇచ్చే మగాడు ఒకడు ఉంటాడని ఒక సామెత ఎక్కడో ఉండే ఉంటుంది. ఆ ఘనత మల్లేశ్వరశర్మ గారికి దక్కింది.

అన్నట్టు మరచి పోయాను. ఈ సమావేశం జరుగుతూన్న సందర్భంలోనే తానా వారు కలుసుకొని 1997 లో తానా సమావేశాన్ని దక్షిణ కేలిఫోర్నియాలో జరపాలని తీర్మానించేరుట. ఇదే నిజమయితే ఈ సమావేశపు కన్వీనరుగా శ్రీమతి రాధాశర్మగారుంటే బాగుంటుందని నా అభిప్రాయం. తానా సమావేశానికి కన్వీనరుగా మగాళ్లే ఉండాలని ఏమయినా నియమమూ, నిబంధనా లేవుగా.

# వెన్నులో కత్తిపోటు

వేమూరి వేంకటేశ్వరరావు

## 1

ఆ రోజు ఫిబ్రవరి ఒకటి. అర్ధరాత్రి పన్నెండు కావస్తోంది. కారు ప్రమాదంలో దెబ్బలు తిన్న కుర్రాడ ప్రాణం రక్షించడం కోసం ఎడ తెరిపి లేకుండా యమధర్మరాజు దూతలతో కుస్తీ పట్టి పట్టి పూర్తిగా అలసి పోయిన డాక్టర్ సుధాకర్ ఆసుపత్రి ఆవరణ దాటి, డాక్టర్లు పడుక్కోడానికి ప్రత్యేకంగా అమర్చిన బంగళా వేపు కాళ్లీడుచుకుంటూ నడుస్తున్నాడు. ఉదయం తొమ్మిది గంటలకి ఇంత తిన్నాడంతే. ఈ అర్ధరాత్రి వేళప్పుడు ఏమిటి తింటాడు? చావు బతుకుల్లో ఉన్న కుర్రాడ ప్రాణం నిలిచిందన్న సంతృప్తితోటే కడుపు నిండ పోయింది.

మొన్నీమధ్యే మెర్సీ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో ట్రామా విభాగానికి ప్రారంభోత్సవం చేసేరు. ఈ కారు ప్రమాదం మూడు నెలలు ముందు జరిగుంటే కుర్రాడు నిష్కారణంగా హరీమని పోయేవాడు. ఆశ్చర్యం కాకపోతే ఏమిటి? ఉదయం రద్దీలో శాన్ డియాగో ఫ్రీవే మీద పెద్ద ప్రమాదం జరిగింది. కారు పచ్చడయి పోయింది. పోలీసులు, పేరామెడిక్కులు ఉక్కు కుప్పలోంచి కొన ఊపిరితో ఉన్న కుర్రాడిని 'ప్రాణదంష్ట్రలు' ఉపయోగించి విడిపించేరు. వెనువెంటనే మెర్సీ ఆసుపత్రికి రేడియోలో వార్తని తెలియ బరచి, హెలికాప్టర్ మీద క్షతగాత్రుడిని తీసికొచ్చి ఆసుపత్రి ప్రాంగణంలో మరొక పది నిమిషాలలో దింపేరు. అదే వేళకి డాక్టర్ సుధాకర్ జట్టు చేతులు రుద్దుకొని, పరికరాలు సర్దుకొని తయారుగా ఉంది. విరిగిన ఎముకలని సరిదిద్ది, చిరిగిన గాయాలని కుట్టి, పోతున్న ప్రాణాలు నిలిపే సరికి అర్ధరాత్రయి పోయింది. 'ఈ ట్రామా వార్డు ఇంకా ఎంతమంది ప్రాణాలని కాపాడుతుందో?' అనుకుంటూ సుధాకర్ బంగళాలో ప్రవేశించి మంచం మీద నడ్డి వాల్చేడు.

'బలమయిన గాయాలు' అనే అర్థం స్ఫురించవలసి వచ్చినప్పుడు ఇంగ్లీషులో 'ట్రామా' అనే మాటని వాడతారు. కారు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, విమాన ప్రమాదాలు, కత్తి పోట్లు, తుపాకి కాల్పులు, దొమ్మీలు వగయిరా సందర్భాలలో బలంగా తగిలిన దెబ్బలే శారీరక ట్రామా అంటే. ఇలా ట్రామాలో ఉన్న వారికి ఎంత త్వరగా వైద్యం అందించ గలిగితే అంత మంచిది. అందుకని కొన్ని కొన్ని పెద్ద పెద్ద నగరాలలోని ఆసుపత్రులలో క్షతగాత్రుల సంరక్షణకి ట్రామా విభాగం అని ఈమధ్యే కొత్తగా మొదలు పెట్టేరు. ఎమర్జెన్సీ వార్డు అంటే ఒక్క గదిలాంటి వసతి మాత్రమే. ట్రామా విభాగం అంటే ఎమర్జెన్సీ వార్డులాంటి గదితో పాటు అంబులెన్సులు, హెలికాప్టర్లు, సంరక్షక దళాలు, నర్సులు, వగయిరా పటాటోపాలన్నీ.

తను స్వగతంగా వేసికొన్న ప్రశ్నకి అంత త్వరగా సమాధానం దొరుకుతుందని సుధాకర్ కలలో కూడా అనుకో లేదు. అలసటతో ఉన్న సుధాకర్ కళ్లు కొంచెం మూతలు పడుతున్నాయి. అదే సమయంలో శాన్ డియాగో నగరంలో మరో మూల. రబ్బరు బొమ్మలు తయారు చేసే కర్మాగారంలో రాత్రి పనంతా పూర్తి చేసికొని ఇరవై ఏళ్ల పీటర్ ఇంటికి చేరుకున్నాడు. గుమ్మం దగ్గర మూడు నీడలు తచ్చాడుతూ కనిపించేయి. ఎవరా అని అనుమాన పడుతూనే ఎందుకేనా మంచిదని తన ఉనికిని తెలియబర్చడానికా అన్నట్లు ఒక దగ్గు దగ్గేడు పీటర్. నీడలు కదల లేదు. 'ఎవరక్కడ? మీ ఇళ్లకి మీరు పొండి' అని బెదురుతూనే అంచేడు. వాళ్లు పోలేదు సరికదా పీటర్ మీదకి లంఘించి వెన్నులో కత్తితో పొడిచి పారిపోయారు.

ఒక క్షణం పాటు వాళ్లు వీపు మీద గుద్దు గుద్దేరనుకున్నాడు పీటర్. ఉత్తర క్షణంలోనే చొక్కా అంతా రక్తసిక్తం అయిపోయింది. పీటర్ మాత్రం ఎలాగో కాలు నిలదొక్కుకుని తలుపు తాళం తీసి లోపలికి అడుగు పెడుతూనే

"అమ్మా, నన్నెవరో పొడచేసేరు" అని అరుస్తూ అక్కడే కుప్పలా కూలి పోయాడు.

కొడుకు రాక కోసం నిరీక్షిస్తూ టెలివిషన్ చూస్తున్న మేరీ ఆ ఆర్తనాదం విని పరిగెత్తుకుని వచ్చి రక్తపు మడుగులో ఉన్న కొడుకుని చూసి, ఒక్క ఉదుటున టెలిఫోన్ ఎత్తి 911 నంబరు డయల్ చేసింది. కొడుని ఎవరో పొడచేసేరని చెప్పి, ఇంటి చిరునామా చెప్పింది.

పీటర్ ముఖం అంతా చెమట పట్టేసింది. చెయ్యి వేసి చూస్తే చల్లగా తగిలింది. మేరీ కొడుకు ముఖాన్ని తువ్వాలుతో తుడచింది. రక్తం కారుతున్న చోట మరొక తువ్వాలు వేసి ప్రవాహాన్ని ఆపడానికి ప్రయత్నించింది. నిమిషాలు యుగాలులా గడుస్తున్నాయి. అప్పటికే గిసేసిన కంద గడ్డలా ఉండవలసిన శరీరం పాలిపోయి ధూసరవర్ణంలోకి మారి పోతున్నాది.

ఈ లోగా గుమ్మంలో సైరన్ ఊదుకుంటూ ముందు పోలీసు కారు, అ వెనకాతలే అంబులెన్సు, ఆ వెనక అగ్ని మాపక దళం వారి ట్రక్కు వచ్చి ఆగేయి. పేరామెడిక్కులు స్టీవు, జిమ్మూ పరిగెత్తుకుని లోపలికి వచ్చేరు. సందేహం లేదు. అందని ఊపిరి కోసం ఎగబాకుతోన్న పీటర్ ముఖంలోకి చావుకళ వచ్చేసింది.

క్షతగాత్రుడి పేరు కనుక్కుని, "పీటర్, మరేం పరవా లేదు," అని మగతలోకి జారుకుంటూన్న మనిషికి ధైర్యం చెప్పి, ఇంకా రక్తం పోతే షాక్ లోకి జారి పోతాడేమోనన్న భయంతో ఒత్తిడి కలిగించే కవచంలాంటి దుస్తులలో శరీరాన్ని చుట్టబెట్టి నిమిషాలమీద పీటర్ని అంబులెన్సులోకి ఎక్కించేరు పేరామెడిక్కులు స్టీవూ, జిమ్మూను.

స్టీవు రేడియో టెలిఫోను తీసుకుని ఆరు నిమిషాలలో అంబులెన్సు మెర్సీ ఆసుపత్రికి చేరుకుంటోందని అంచనా వార్తని అంద చేసేడు. అర్ధరాత్రి ఆ నిశీధిలో అంబులెన్సు బాణాన్ని విడచిన అమ్ములా దూసుకు పోతూ ఉంటే, పేషెంటు పరిస్థితిని పరిపూర్ణంగా రేడియో ద్వారా పంపించడం మొదలు పెట్టేడు స్టీవు.

"కోడ్ ట్రామా, కోడ్ ట్రామా" అని ఆసుపత్రి వరండాలు ప్రతిధ్వనించేలా లవుడ్ స్పీకర్ చెబుతోంది. అదే వార్త ఆసుపత్రి ప్రాంగణాలలోను, పరిసరాలలోనూ ఉన్న పద్దెనిమిది మంది నిపుణులకి బీపర్ ద్వారా అందజేయడం జరిగింది. మూడు నిమిషాలు తిరిగేసరికి, డాక్టర్లు, నర్సులు, టెక్నీషియన్లు, వగయిరాలంతా ట్రామా వార్డులోని ఊపిరిపోత గదిలో సమావేశం అయేరు.

రేడియో గదిలోంచి ఆర్చీ జాన్సన్ రేడియో ద్వారా వస్తూన్న వార్తలని ఒక పక్కనుండి వింటూ, మరొక పక్కనుండి మైక్రొఫోన్లో పేషెంటు పరిస్థితి చెబుతూ ఉంటే లవుడ్ స్పీకర్ మీద ట్రామా వార్డులో అందరికీ వినిపిస్తోంది.

"కత్తి పోటు...ఛాతీలో ఎడమ పక్కని.... గొట్టంలోంచి వచ్చినట్లు రక్త స్రావం... నాడి అందడం లేదుట.... కండ్లు తేల వేసేడుట....."

పూర్తిగా స్పృహ తప్పిపోయే లోగా అంబులెన్సులో ఉన్న నర్సులు పీటర్ గొంతుకలోకి అక్కడనుండి శ్వాసనాళంలోకి ఒక రబ్బరు గొట్టాన్ని దింపి దాని ద్వారా ఉఛ్వాస నిశ్వాసాలకి ఒక దారి కల్పించేరు. ఇప్పటికే చాల రక్తం పోయిందేమో, ఉన్న కాస్త రక్తం మెదడుకి సరఫరా కాక పోతే మెదడు దెబ్బ తింటుందని ఇందాకా ఇంటి దగ్గర తొడిగిన ఒత్తిడి కవచాన్ని బిగించేరు.

సూదిమందులని తిన్నగా రక్తంలోకి పంపేదుకని చేతులలోని సిరలలోకి సూదిని ఎక్కించడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయిపోయాయి. రక్తం ప్రవహిస్తూ ఉంటే సిరలు ఉబ్బి ఉంటాయి. అప్పుడు సూది సులభంగా దిగుతుంది. అప్పడంలా అణగిపోతే నర్సు మాత్రం ఏమిటి చెయ్యగలదు? ఆదిలోనే హంసపాదులా పేషెంటుని ఆసుపత్రికి తీసికెళ్లే లోగానే ప్రాణం పోతే ఎలా? అందుకని పక్కనున్న పెద్ద పెరామెడిక్కు కలుగ జేసికొని సూదిని మెడలో ఉన్న పెద్ద గొట్టం లాంటి గళసిర లోనికి పొడిచేడు. సూది రక్తనాళం లోనికి దిగగానే వెంటనే పిచికారీ యొక్క గాజుగొట్టం లోనికి రక్తం చిమ్ముకు రావాలి. కాని సిరింజి లోకి ఒక్క చుక్క రక్తం కూడా రాలేదు. చచ్చిన శరీరాన్ని ఆసుపత్రికి తీసికెళుతున్నారా?

స్పందించడం మానేసిన గుండెకాయని తిరిగి స్పందింప జేసే పద్ధతిని ఇంగ్లీషులో 'సిపీఆర్' అంటారు.

కారులో తను ఏమిటి చేస్తున్నాడో ఆసుపత్రిలో ఉన్న వైద్య బృందానికి తెలియడానికి స్టీవు "సిపీఆర్ మొదలు పెడుతున్నాం" అని మైకులో అరుస్తూ, చచ్చిన శరీరంలో ప్రాణం పొయ్యడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.

స్టీవు మైకులో అరచిన 'సిపీఆర్' అన్న మాట ఆసుపత్రి ప్రాంగణం అంతా ప్రతిధ్వనించింది.

మగత మగతగా ఉన్న సుధాకర్ నిద్ర పోదామనుకున్న ఆశకి స్వస్తి పలికి, ఆసుపత్రి లోకి పరుగుపరుగున వస్తూ 'సిపీఆర్' అన్న మాటని విన్నాడు. వీధి బట్టలు మార్చుకుందికి కూడా వ్యవధి లేదు. ఒక్క ఉదుటున చేతులు సబ్బుతో కడుక్కుంటూ ఉంటే ఆయనకి సహాయంచేసే నర్సు "సర్జరీ లోకి తీసికెళ్లడానికి కాలం సరిపోదు. ఇక్కడకిక్కడే 'థొరకోట'మీకి సన్నాహాలు చెస్తున్నాం" అని చేతులు రుద్దుకుంటూన్న డాక్టర్ సుధాకర్‌కి వినిపించేలా అరచింది. 'థొరకోటమీ' అన్న ఇంగ్లీషు మాటకి 'హృదయ విదారితం' అన్నది సరి అయిన తెలుగు సేత. అంటే గుండెని చీల్చడం.

"ట్రామా వార్డు పెరటి గుమ్మంలోకి వచ్చేసేం" అని స్టీవు రేడియోలో చెప్పడమేమిటి అరడజను మంది నర్సులు, సహాయకులు బయటకి పరిగెత్తుకుని వెళ్లడమేమిటి, పీటర్ శరీరాన్ని స్ట్రెచరు మీద తోసుకు రావడమేమిటి, అంతా ఇలా మెరుపులా జరిగి పోయింది.

పీటర్ శరీరాన్ని ఎత్తి బల్లమీద పడుక్కోబెడుతూ ఉంటే పెద్దనర్సు "ఈ కేసు లాభం లేదు" అంటూ పెదవి విరిచేసింది. ఆ మాటని ఏమాత్రం పట్టించుకోకుండా మత్తుమందు ఇచ్చే వైద్యుడు, శ్వాసనాళం ఎలా ఉందోనని పరీక్ష ప్రారంభించేడు. మరో ఇద్దరు వైద్యులు చేతులలోను, కాళ్లల్లోను చిన్న చిన్న కంతలు పెట్టి, అప్పడాలలా అణగి పోయి ఉన్న సిరలలోకి తిన్నగా మందు ఎక్కించడానికి కావలసిన సదుపాయాలు చేస్తున్నారు. సెలీను సీసాలు పట్టకుని మరిద్దరు నర్సులు తయారుగా ఉన్నారు. మరొక నర్సు సార్వజనిక ధాతృత్వ (యూనివర్సల్ డోనర్) జాతికి చెందిన రక్తం తయారుగా పట్టుకుని ఉంది.

ఈ ప్రయత్నాలు ఇలా జరుగుతూ ఉండగానే పెద్ద నర్సు ఏంటీసెప్టిక్ ద్రావణంలో ముంచిన స్పంజితో స్టీవు ఛాతీని అటు నుండి ఇటు తుడుస్తూ ఉంటే సుధాకర్ మత్తుమందు ఇచ్చే వైద్యుడి సైగ కోసం ఎదురు చూస్తూ, చేతికి రబ్బరు తొడుగులు వేసికొని, "స్కాల్పెల్" అని హుకుం జారీ చేసేడు.

నర్సు అందించిన కత్తితో ~~స్టీవు~~ ఛాతీ మీద అడ్డుగా ఇటు నుండి అటు ఒక కోత కోసేడు సుధాకర్. ఈ కోతనే ఇంగ్లీషులో 'లేటరల్ ఇన్సిషన్' అంటారు. కత్తిపోటు కారణంగా హృదయ కుహరంలోకి స్రవించి పేరుకుంటూన్న రక్తం ఒక ముద్దలా నేల మీద పడింది. చేతిని లోపలికి పోనిచ్చి మరికొంత రక్తాన్ని బయటకి తోడేసేడు సుధాకర్.

తర్వాత చిల్లు పడి అణగారిన ఊపిరితిత్తి పక్కనుండి చేతిని పోనిచ్చి గుండెకాయ చుట్టూ ఉన్న పొరని నెమ్మదిగా చీల్చి, అప్పటికే రక్తపులేమి వల్ల ముకుళించుకు పోయి స్పందన లేకుండా ఆగిపోయిన గుండెకాయని చేత్తో పట్టుకుని నెమ్మదిగా పిసకడం మొదలు పెట్టేడు. ఆ మాంసపు ముద్దలో చైతన్యం లేదు.

"ఈ గుండెకాయలో రక్తం లేదు. అంతా ఖాళీ. ఇంక ఇదెలా కొట్టుకుంటుంది?" అని తనలో తనే గొణుగుకుంటూ, "చిన్న కుర్రాడు. అనుభవించ వలసిన రోజులన్నీ ముందే ఉన్నాయి. ఈ కుర్రాడు చావడానికి వీలులేదు. మెర్సీ ఆసుపత్రి ట్రామా వార్డులో అస్సలు వీలు లేదు," అని మనస్సులోనే అనుకుంటూ గుండెలో చలనం కోసం విశ్వప్రయత్నం చేస్తున్నాడు.

## 2

శాన్ డియాగో నగరానికి ట్రామా వార్డు తెచ్చిన ఘటికుడు డాక్టర్ రిచ్చర్డ్ వర్జిలియో. ఆయన, ఆయన అనునాయులు వియత్నామ్ యుద్ధంలో దెబ్బలు తగిలిన సిపాయిలని వందలకొద్దీ మృత్యువు వాత నుండి రక్షించ గలిగేరంటే దానికి ముఖ్య కారణం అన్ని హంగులు ఉన్న మిలటరీ బీడాసుపత్రి వారికి అందుబాటులో ఉండడమే. దెబ్బ తగలడమేమిటి, క్షతగాత్రులని క్షణాల మీద హెలికాప్టర్‌లో ఆసుపత్రికి తీసుకు రావడమేమిటి, వాళ్లకి మిలటరీ పద్ధతిలో నర్సులు, డాక్టర్లు సంరక్షణ చెయ్యడమేమిటి. అన్ని వనరులు అంత క్రమశిక్షణ ఉండబట్టి మృత్యువు కోరల్లోంచి ఎంతమందినో బయటకు లాగేరు.

యుద్ధం నుండి తిరిగొచ్చిన తర్వాత బల్బోవా నేవీ ఆసుపత్రిలో పనిచేస్తూ. అప్పుడప్పుడు తీరుబడి చేసికొని, సేన్ డియాగోలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులలోని ఎమర్జెన్సీ వార్డులలో పనిచేసి వేన్నీళ్లకి చన్నీళ్లలా ఉంటాయని నాలుగు రాళ్లు గణించుకునేవాడు డాక్టర్ వర్జిలియో. ఆ సందర్భంలో ఎన్నో పర్యాయాలు చూసేడాయన. అంబులెన్సు క్షతగాత్రుడిని తీసికొని రావడం. అవసరానికి అదనంగా కావలసిన రక్తం వేళకి ఆసుపత్రిలో ఉండక పోవడం. రక్తపు బేంకుకి టేక్సీని పంపించి కావలసిన రక్తం తెప్పిస్తే, కావలసిన నైపుణ్యం ఉన్న వైద్యుడు వేళకి దొరకక పోవడం. ఇలా అడుగడుక్కీ అరలక్ష అవాంతరాలు వచ్చి పడుతూ ఉంటే పోయే ప్రాణం మీన మేషాలు లెక్క పెడుతూ మంచి ముహూర్తం కోసం కూర్చుంటుందా?

ఒక సారి ఏమయిందంటే పన్నెండేళ్ల కుర్రాడికి పొట్ట మీద దెబ్బ తగిలి, లోపల ఉన్న పృక్కకము చితికిపోయింది. కుర్రాడిని అంబులెన్సులో మెర్సీ ఆసుపత్రికి తీసికొచ్చేరు. కావలసిన డాక్టర్లని, నర్సులని, మిగిలిన సిబ్బందినీ సమకూర్చుకొనేసరికి పుణ్యకాలం కాస్తా పూర్తయి పోయింది. కుర్రాడు కాస్తా చెయ్యి జారి పోయాడు.

"మేము చెయ్య గలిగినంతా చేసేం. ఆ భగవంతుని సాయం కూడా సమకూరక పోతే మానవ మాత్రులం మనం ఏమిటి చెయ్యగలం" అని వేదాంత ధోరణిలో శోకిస్తూన్న తల్లిని ఓదార్చేడు డాక్టర్ వర్జిలియో. కాని చెయ్య గలిగినదంతా చెయ్యలేదని రాబర్ట్ అంతరాత్మ ఘోషించింది. "ఇదే వియత్నామ్ అయితే ఇలా జరిగుండేది కాదు కదా" అని ఆయన ఎన్ని సార్లో అనుకునేవాడు.

అటువంటి ఉద్రేకంలో ఉత్తనే అలా అనేసుకుని ఊరుకుండి పోతే అది శ్మశాన వైరాగ్యమే అవుతుంది. కార్యసూరుడు కనుక ఆచరణలో పెట్టడానికి ఒక పథకం వేసేడు. ప్రజలని, ఊళ్లో పెత్తనం వెలగబెట్టే పెద్దలని పట్టేడు. దొరికిన వాళ్లకి కాకా పట్టేడు. ఊళ్లో ఉన్న వివిధ ఆసుపత్రులలో ఉన్న వనరులని సమష్టిగా వాడుకుంటే క్షతగాత్రులకి కావలసిన సదుపాయం చెయ్యడం కష్టం కాదని పోరాడేడు. ఏకైక లక్ష్యంతో, చిత్త శుద్ధితో, ఆహోరాత్రాలు ఇలా నాలుగేళ్లు పోరాటం సలపగా ప్రభుత్వం ఒక కమీషన్‌ని నియమించేరు. ఆ కమిషన్ వారి సిఫారుసు ప్రకారం ఆ జిల్లాలో ఉన్న ఆసుపత్రులలో

ముప్ఫయ్యింటిని ట్రామా ఆసుపత్రులుగా ప్రవచించేరు. అంటే ఈ ఆసుపత్రులలో ట్రామా ట్రీట్‌మెంటుకి కావలసిన సదుపాయాలు సమకూర్చేరు. ఆ ప్రాంతాలలో ఉన్న సర్జన్‌లలో ప్రకాండులని ఎంపిక చేసి ఆసుపత్రి ఒక్కంటికి ముప్ఫయి మందిని చొప్పున కేటాయించేరు. వారిలో వారు వాటాలు వేసికొని ఎవరో ఒకరు ఇరవై నాలుగు గంటలూ ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉండి కాపలా కాసేటట్టు ఒప్పందం చేసికొన్నారు. క్షతగాత్రులని తీసికొని రావడానికి కార్లు, హెలికాప్టర్లు, మొదలయిన వాహనాలు, ఆ వాహనాలలోనే ప్రథమ చికిత్స చెయ్యడానికి కావలసిన సదుపాయాలు, ఆ వాహనాలు కదలికలో ఉన్నా సరే ఆసుపత్రులతో సంభాషణలు జరపడానికి వీలుగా నిస్తంతీ వార్తావాహక పరికరాలు, ఇలా చాల బందోబస్తుగా ఎన్నో ఏర్పాట్లు చేసేరు. యమభటులు వచ్చే లోగా ప్రాణభటులు ప్రమాద ప్రదేశానికి చేరుకోవాలన్నది వాళ్ల లక్ష్యం.

## 3

ఆ ఏర్పాట్లలలోనూ, ఒప్పందాలలోనూ పాత్రధారుడైన సుధాకర్ ఆ రోజు, ఆ నిశిరాత్రి రక్తసిక్తమయిన చేతులతో పీటర్‌కి ప్రాణం పోసే ప్రయత్నంలో అతని హృదయ కుహరంలో చెయ్యి పెట్టి మారాం చేస్తూన్న గండెకాయని కొట్టుకోమని బుజ్జగిస్తున్నాడు. చుట్టూ ఉన్న సిబ్బంది అంతా ఉత్కంఠతో నిశ్శబ్దంగా ఎవరి పనులు చెయ్యడంలో నిమగ్నులయి ఉండడంచేత కాబోలు పీటర్ ఊపిరితిత్తులలోకి గాలిని కొడుతూన్న యంత్రం చేసే చప్పుడు వింతగా వినిపిస్తోంది. ఇంతలో సుధాకర్ వేలిదగ్గర హృదయ కవాటపు కండరం చిన్నగా భ్రమించిందా అన్న భ్రమ కలగడంతో, "ఏదో కదులుతోంది" అని ఆయన అనడం, అంతలోనే అప్పచ్చిలా అణుచుకు పోయిన గుండె రక్త ప్రవాహంతో నిండడం, వెనువెంటనే బుడుక్కు బుడుక్కు మని గుండె కొట్టుకోవడం మొదలయాయి. "నెగ్గేమురా బాబూ" అనుకుంటూ సుధాకర్ ఊపిరి పీల్చుకున్నాడు.

గుండె కొట్టుకోవడం మొదలవగానే రక్త ప్రసరణ కూడా మొదలయింది. గుండె ముకుళించుకున్నప్పుడల్లా ధమనులలోకి వెళ్లే రక్తం వీపులో ఉన్న కత్తిపోటు బెజ్జంలోంచి బయటకి బుస్ బుస్ మంటూ వచ్చేస్తోంది. డాక్టర్ సుధాకర్‌కి సహాయంచేస్తూన్న విద్యార్థివైద్యుడు, గబగబా ఊపిరితిత్తిని పక్కకి ఒత్తిగిల్లింపించి పట్టుకున్నాడు. పిసుకుతూన్న గుండెకాయని దాని యథాస్థానంలోకి వెళ్లేలా సుధాకర్ జారవిడిచేడు. అప్పుడు కనిపించింది. గుండెకాయ కుడి జఠరిక మీద అంగుళం పొడుగు కత్తివేటు. ఆ గాయాన్ని తన చూపుడు వేలితో మూసి, గుండె కండరాన్ని నెమ్మదిగా పది నిమిషాల పాటు తన వేళ్లతో దువ్వి, అప్పుడు ఆ వేలిని అలాగే ఉండనిచ్చి ఆ అంగుళం పొడుగు గాయాన్ని నాలుగు కుట్లు వేసి అతికేడు సుధాకర్. అప్పటికి చెయ్యవలసిన పని ఇంకా చాలా ఉంది కనుక ఛాతీ మీద తను కోసిన కోతని పూర్తిగా మూసెయ్యకుండా కొక్కేలు తగిలించి ఉంచేడు.

అప్పటికి పీటర్ ఆసుపత్రి పాంగణంలో ప్రవేశించి అరగంట అయింది. ప్రాణం నిలబడింది కనుక ఎమర్జెన్సీ గదిలోంచి మేడమీద నున్న పెద్ద ఆపరేషన్ గదిలోకి బదిలీ చేసే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ అర్ధగంట లోనూ గుండెకాయ మీద శస్త్రచికిత్స చెయ్యడంలో ప్రత్యేక ప్రావీణ్యత ఉన్న మరొక పెద్ద డాక్టర్ని పిలిపించడం జరిగింది. ఆయన మేడ మీద సబ్బుతో చేతులు రుద్దుకుని తయారయ్యే తంతంగంలో ఉన్నాడు. మిగిలిన మరమ్మత్తులు చెయ్యవలసిన భాధ్యత ఆయనది. ప్రథమ చికిత్స చేసి పేషెంటు చచ్చిపోకుండా కాపాడే వరకే ఎమర్జెన్సీ వార్డు వారి భాధ్యత.

డాక్టర్ సుధాకర్ చెయ్యవలసిన పని అయిపోయింది. చేతులు కడుక్కొని బయటకి వచ్చే సరికి పీటర్ తల్లి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దేవుడిని ప్రార్థిస్తూ కూర్చొంది. సుధాకర్ ఆవిడ పక్కకి చేరి పీటర్ బతికే ఉన్నాడనీ, పెద్ద గండం గడిచిందనీ, ప్రాణం నిలచిందనీ, పరిస్థితి మాత్రం ఇంకా అపాయకరంగానే ఉందనీ, పెద్ద డాక్టరు మంచి అనుభవం ఉన్నవాడనీ చెప్పి, ఊరడించేడు.

పీటర్ ఇంకా గట్టెక్కలేదని సుధాకర్‌కి తెలుసు. గుండె కొట్టుకోగానే సరి పోయిందా. మిగిలిన అవయవాల ఆరోగ్యం ఎలా ఉంటుందో?

ఇంక ఈ రాత్రికి ఎలాగూ నిద్ర లేదని సుధాకర్‌కి తెలుసు. అపరాత్రి వేళ రెండు గంటలకి తిండేమిటని ఆలోచించకుండా నర్సు అందించిన రొట్టె ముక్క తిని ఇన్ని పాలు తాగి అలాగే అక్కడ కుర్చీలో కూలబడి చిన్న కునుకు తీసేడు. మేడ మీద సర్జరీ పూర్తి అయే వేళకి పీటర్‌ని చూడడానికి సుధాకర్ వెళ్లేడు. ఆ రాత్రల్లా నిమిషానికో గండం. రక్త ప్రసరణ సజావుగా సాగడం మొదలయిన తర్వాత మూత్రపిండాలు, కాలేయం నెమ్మదిగా తమ తమ పనులు చెయ్యడం మొదలు పెట్టేయి. కాని హృదయ స్పందన మాత్రం లబ్ డబ్ మంటూ ఉండవలసినది అప్పుడప్పుడు బుడబుడక్కల వాడి ఢమరుకంలా దబదబా కొట్టుకోవడం మొదలు పెట్టింది. ఈ రకం ప్రవర్తనని మందులు వాడి అదుపులో పెట్టేరు. మరొక సారి పీటర్ ఒళ్లంతా చల్లబడిపోయింది. ఈ గండం గడవడానికి ఒళ్లంతా దుప్పట్లు కప్పి, వెచ్చబెట్టిన రక్తాన్ని ఎక్కించి ఎలాగో గట్టెక్కించేరు. ఆ రాత్రంతా సుధాకర్ జాగరం చేసేడు.

తెల్లారగానే పీటర్‌ని మరొక వైద్యుడికి అప్పజెప్పి బంగళాకొచ్చి ఒక చిన్న కునుకు తీసేడు సుధాకర్.

మర్నాడు తల్లిని తీసికెళ్లి ఇంకా మగతలో ఉన్న కొడుకుని చూపించేడు సుధాకర్. పీటర్ చేతులు పట్టుకొని తననొక సారి పలకరించమని ప్రాథేయ పడింది, మేరీ. ఫలితం సూన్యం.

మూడో రోజు తల్లిని చూసి, "అమ్మా, నాకు ఏమయిందమ్మా?" అని అడిగేడు పీటర్.

మార్చి ఏడో తారీఖున పీటర్ ఇంటికెళ్లేడు. సెప్టెంబరు వచ్చేసరికి కారు తోలుకుంటూ కులాసాగా తిరగడం మొదలు పెట్టేడు. డిసెంబర్ వేళకి మళ్లా రబ్బరు బొమ్మల కార్ఖానాలో పనికి వెళ్లడం మొదలు పెట్టేడు పీటర్.

క్రిస్‌మస్ ముందురోజు ఒక చిన్న పెట్టె చుట్టూ రంగు కాగితం చుట్టి, అందంగా అలంకరించి సుధాకర్ ఆఫీసుకి వచ్చి బల్ల మీద పెట్టేడు పీటర్. బహుమానాలేవీ పేషెంట్ల దగ్గర పుచ్చుకో కూడదని ఆ ఆసుపత్రిలో ఒక నిబంధన, నియమమూ ఉన్నాయి. అందుకని

"మా ధర్మం మేము నిర్వర్తించేము. దీనికి బహుమానాలేవీ పుచ్చుకో కూడదు" అని మందలింపు ధ్వనించేలా చెప్పి చూసేడు సుధాకర్.

"విప్పి చూడండి" అని బలవంతం చేసేడు పీటర్.

సుధాకర్ విప్పి చూసేడు. లోపల ఎర్రటి గుండెకాయ ఉంది. రబ్బరుతో చేసినది. ఆ గుండెకాయ నమూనా యొక్క కుడి జఠరిక మీద అంగుళం మేర ఒక గాయం పడ్డట్టు ఒక మచ్చ ఉంది.

"మీకు, మీ సిబ్బందికి, ఈ ఆసుపత్రికి ఎంతో రుణపడి ఉన్నాను. మీ కోసం ప్రత్యేకం మా కర్మాగారంలో నేనే స్వయంగా చేసేను. హృదయ పూర్వకంగా సమర్పించుకుంట ున్నాను" అన్నాడు పీటర్ నవ్వుతూ.

ఇంత చిన్న బహుమానం పుచ్చుకోవడంలో తప్పేమీ కనిపించ లేదు. కాని పీటర్ ప్రభృతులకి ఎందరికో ప్రాణబిక్ష పెట్టినది తను కాదనీ, డాక్టర్ రిచ్చర్డ్ వర్జిలియో యొక్క చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష అనీ సుధాకర్‌కి తెలుసు. ఆయన ప్రోద్బలంతో మెర్సీ ఆసుపత్రిలో ట్రామా విభాగం కట్టి ఉండక పోతే పీటర్ బతికి ఉండేవాడు కాదని డాక్టర్ సుధాకర్ నమ్మకం. అయినా చేతికి చిక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసికుందామని, సుధాకర్ అన్నాడు.

"పీటర్. ఈ చిన్ని బహుమానాన్ని మా ఆసుపత్రి తరఫున పుచ్చుకుందికి అభ్యంతరం లేదు. కాని ఇటువంటి చిన్న

బహుమానంతో నువ్వు మా రుణం తీర్చలేవు. కనుక ఒక ఈ రుణ విముక్తికి ఒక చిటకా చెబుతాను గుర్తుంచుకో. నీ అవసరం ఇంకా ఏదో ఈ ప్రపంచానికి ఉండబట్టే నువ్వు మృత్యువు ముఖం నుండి బయట పడ్డావు. ఈ ప్రపంచానికి నీ వల్ల జరగవలసిన ప్రయోజనం ఏదో ఉంది. నీ మాటలలోనే చెప్పాలంటే, నువ్వు ఈ ప్రపంచానికి రుణపడి ఉన్నావు. కనుక నీ జీవితం సద్వినియోగం చేసికో. మరొక జీవిని రక్షించగలిగే అవకాశం నీకు దక్కినప్పుడు మాత్రం వదలుకోకు. అప్పుడే నీ రుణం తీరుతుంది."

"బొమ్మల వ్యాపారంలో ఉన్న నేను ప్రాణాలు ఎక్కడ పొయ్యగలనండీ"

"నువ్వే ప్రాణం పొయ్యక్కరలేదు. ప్రాణాలు పోసే సదుపాయాలు అమర్చాలనే దీక్షతో కార్యశూరులు ఎప్పుడేనా వచ్చి సహాయం అర్థిస్తే కాదనకు. అప్పుడే నీ రుణం తీరుతుంది. నీకు ఎవరయితే సహాయం చేసేరో వాళ్లకే తిరిగి నువ్వు సహాయం చెయ్యబూనుకుంటే అది ఇచ్చినమ్మ వాయినం పుచ్చుకునమ్మ వాయినం అవుతుంది. అప్పు తీర్చినట్లవుతుంది. రుణం తీరదు. అయినా ఈ రుణం తీర్చ వలసినది నాకు కాదు, ఈ ఆసుపత్రికి కాదు. సాటి మానవుడికి. నీ సహోదరులకి. ఈ సంఘానికి. నీకు సహాయం చేసిన సమాజ వ్యవస్థకి నువ్వు రుణం తీర్చుకోక పోతే అది ఆ సమాజానికి వెన్నుపోటే అవుతుంది."

సాటి మానవుడిని ఆపత్కాలంలో ఆదుకునే ఉదారబుద్ధి, దాతృత్వం ఉన్న దాతలు ఇంకా అమెరికాలో ఉండబట్టే ఈ దేశపు పౌరులని కర్మయోగులనీ, ఈ దేశాన్ని కర్మభూమి అనీ వివేకానందుడిలాంటి మహానుభావులు వేనోళ్ల కొనియాడేరన్న విషయం డాక్టర్ సుధాకర్‌కి తెలుసు.

శ్రీ బాపు గారు తానా ప్రమేయంగా ప్రత్యేక, నూతన వ్యంగ్యచిత్రాలు






మిరప కాయలు ఎక్కువ తింటే ఆరోగ్యం పాడవుతుందనే అపోహ ఒకటుంది. అయితే మిరపకాయలు ఆరోగ్యం పెంపుదలకు ఎంతగానో దోహదం చేస్తాయని వైద్యశాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్నారు. మన ఆంధ్రులకు ఘాటైన మిరపకాయ కారంతో తయారయ్యే ఆవకాయ, మాగాయ, కొరివికారం, గోంగూర మొదలైన పచ్చళ్ళు, పచ్చిమిరపకాయ బజ్జీలు అంటే ఎంతో ఇష్టం. బహుశా ఈ కారణంవల్లనే ఆంధ్రులకు తెలివితేటలు, క్రోధం, పౌరుషం, ఉత్సాహం మొదలైన లక్షణాలు మిగిలినవారికంటే ఎక్కువగా ఉన్నాయి. మిరపకాయలు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని శాస్త్రవేత్తల పరీక్షలో వెల్లడైంది.

# "ఆంధ్రా మిర్చి ఆరోగ్యం!" అంటోంది రిసెర్చి

* మద్యం సేవించేవారికి కలిగే అనర్థాలు, రసాయన పదార్థాలు తినడంవలన కలిగే అనర్థాలను నిరోధించగల శక్తి మిరపకాయలకు ఉందని శాస్త్రిజ్ఞులు వెల్లడించారు.

* శరీరం పెరుగుదలకు, పోషణకు అవసరమైన విటమిన్లు మిరపకాయలలో ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

* హంగేరీ దేశంలో తయారయ్యే మిరపకాయలలో, నిమ్మకాయలో లభించే 'సి' విటమిన్ కన్నా ఎక్కువ లభిస్తుంది.

* క్యారట్‌లో 'కారటోన్' అనే పదార్థం ఎక్కువ వుంటుందని అందరూ క్యారట్ తింటున్నారు. ఈ 'కారటోన్' వలన 'ఎ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.- 'ఎ' విటమిన్ విషయంలో క్యారట్‌తో మిరపకాయను పోల్చిచూస్తే మిరపకాయలోనే 'ఎ' విటమిన్ అధికంగా వుందని తేలింది.

* మిరప పొడితో తయారైన పళ్ళపొడి దంతాలను మరింత గట్టిగా ఉంచుతుందని మన పెద్దలు ప్రకృతిసిద్ధమైన మూలికలతో పళ్ళపొడి తయారుచేసి దానికి కొంత మిరప పొడి చేర్చేవారు.

* స్పెయిన్‌లోని సైనికులు ఎక్కవగా మిరపకాయలు తినడంవలన వారిలో దృష్టిలోపాలు లేవని కనుగొన్నారు.

* అజీర్ణంతో బాధపడేవారికి మలేసియాలో మిరపకాయలతో తయారుచేసిన మందు ఇస్తారు.

* ఇండోనేసియాలో స్త్రీలకు సులువుగా ప్రసవం రావడానికి మిరపకాయల మందును ఇస్తున్నారు.

* మన ఆయుర్వేదంలో వేడినీటిలో మిరియాల కషాయం తయారుచేసి ఇస్తే జ్వరం, గొంతునొప్పి తగ్గుతుందని పేర్కొనడం జరిగింది. ఆధునిక వైద్యులు జలుబు తగ్గడానికి మిరపకాయలు ఎక్కువ వాడాలని సూచిస్తున్నారు.

* మిరపకాయలలో 'ఫ్లూ' జ్వరం, ఊపిరి తిత్తుల వ్యాధులను నిరోధించే శక్తి వుంది. యాంటీ బయోటిక్స్‌లో వలె మిరపకాయలలో సైడు ఎఫెక్ట్ వుండవని డాక్టర్లు చెబుతున్నారు.

* మిరపకాయలు తింటే స్థూలకాయం రాదని, మిరపకాయలలో వేడి చేసే గుణం లేదని జపనీస్ శాస్త్రవేత్తలు తమ ప్రయోగాల ద్వారా నిరూపించారు.

* థాయ్‌లాండ్‌లోని సైంటిస్టులు మిరపకాయలు రక్తం గడ్డకట్టకుండా నివారిస్తుందని వెల్లడించారు.

* మిరపకాయలతో తయారుచేసిన రసం శరీరం మీద రాస్తే ముందు కొంత మంటగావున్నా తర్వాత అది మత్తుమందులా పనిచేస్తుందని వైద్య పరిశోధనలలో వెల్లడైంది. పూర్వం రోజులో మత్తుమందు ఇవ్వకుండా ఇటువంటి రసాయనాన్ని రోగి వంటికి పూసి శస్త్ర చికిత్సలు చేసేవారుట...!

* మిరపకాయలు నోటిలో లాలాజలాన్ని మరింత ఊరించి, ఆహార ప్రియత్వాన్ని మరింత పెంచుతాయని అమెరికాలో ఇటీవల నిరూపించారు. మిరపకాలు తింటే నోరు ఎందుకు పనికిరాకుండా పోతుందని ఆహారపదార్థాల రుచి తెలియదని గతంలో వున్న అభిప్రాయాలను ఈ పరిశోధన కొట్టిపారేసింది.

* మిరపకాయలు ఆకుపచ్చవి, ఎరువు రంగులో వున్నవి, 'కాప్సికమ్' మజ్జిగలో ఊరవేసే ఊరు మిరపకాయలు, నిమ్మకాయ రసంలో ఊరించినవి రకరకాలుగా వాటిని మనం ఇప్పటివరకు ఉపయోగిస్తున్నాము.

* అల్సర్‌కు కారణం అవుతుందని మనం అనుకునే మిరపకాయలో కూడా కొన్ని సుగుణాలున్నాయని మనకు తెలియదు. తెలిసాక 'కారం మీద మరింత మమ'కారం' పెరుగుతుందేమో!

—న్యూస్ నెట్‌వర్క్
విజయవాడ

## ఎందు వెదకుదురా

హరికాంభోజి రాగం.........ఆదితాళం

ఎందువెదకుదురా....ని
న్నెందు వెదకుదురా? ||ఎందు||

కంచిలోనా? కాశీలోనా?
పూరీలోనా? పూణేలోనా? ||ఎందు||

కొండలపైనా? బండలలోనా?
కానలలోనా? కోనలలోనా? ||ఎందు||

నింగిపైనా? గంగలోనా?
ఈ భువిపైనా? ఆ దివిలోనా? ||ఎందు||

ఇందున్నావనీ అందున్నావనీ
ఎందైనను నీవుందువనీ....
ఎందరెందరో అన్నాగానీ
ఎందునుగానని మందమతినై ||ఎందు||

అంధుడనై, మోహాంధుడనై, విషయ
రంధుడనై నిజతత్త్వమెరుంగక ||ఎందు||

— మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*

## A BLEEDING HEART II

by Bulusu Lakshman

A starry night.
The streets all bald.
Tufts of scented air wafted through.
I stood there, a lone figure,
counting the seconds on my finger tips.
As a couple of seconds ticked away, she came.

My fancy knew no bounds.
She gave a faint smile as she came near.
My hands clasped her tender palm and -
Then a sharp stare at her befitting eyes.
As she returned my stare,
I said a few hope-laden words,
'I am interested in marrying you'.
'No', she responded with a sigh, and continued,
'Some things don't happen like that.
I am not interested.
I don't like such things'.
My heart broke like glass.
The sentences rang in my ears.
It was incredible.
I asked her again, 'Are you sure ?'
'Yes' came the reply.

She shared the last stare and walked away.
Romance, Love, Poetry -
All these seemed meaningless.
The soft corner seemed to melt.
Laden with sorrow,
I murmured her name to myself.
In the stillness, I moored
'The moments which were so dear
are no more'.
She left me.
What alone remained was
A BLEEDING HEART.

-దూసి ధర్మారావు, Srikakulam, AP

(నవంబరునెలలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి జయంతి. ఆ సందర్భంగా......)

కలికిపాటల కోయిలకులంలో పుట్టి, రెల్లుపూలపానుపులాంటి తెలుగు సాహిత్యం మీద నిత్యనూతన స్వాదుగానజీవసారము వెన్నెలగా కురిపించి తెలుగు మనసులు చిగురులెత్తగా పాడిన పికకుమారుడు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు. ఆయన స్వేచ్ఛాప్రియుడు. గగనపథవిహార విహంగపతి. ఆకులో ఆకు. పూవులో పూవు. గలగలమని వీచు చిరుగాలిలో కెరటం. ఆ స్వేచ్ఛాప్రియత్వం అవధులు లేనిది.

క్రౌర్యకౌటిల్య కల్పిత కఠిన దాస్య
శృంఖలములు తమంతనె చెదిరిపోవ
గగనతలము మార్మోగగా కంఠమెత్తి
జగమునిండ స్వేచ్ఛాగాన ఝరులునింతు.

అని ప్రతిజ్ఞచేసి, తన స్వేచ్ఛాగానంతో తిమిరలతలకు తారకాకుసుమాలు పూయించారు. మోడులకు మ్రాకులకూ చిగుళ్ళు తొడిగారు.

భావకవిత్వానికి ఆత్మాశ్రయరీతి ప్రధాన లక్షణం అయితే, దుఃఖానుభూతిని వర్ణించడంలో శాస్త్రిగారి ప్రతిభ అతిలోకోత్తరం. 'అమలమోహన సంగీతం'లో కూడ ఆయనహృదయదళన దారుణ రోదన ధ్వనులు' విన్నారు. 'ఎవ్వరని ఎంతురో!నన్ను. ఏననంత శోకభీకర తిమిరలోకైకపతిని' అని పలవరిస్తూ, నాకు నిశ్వాసతాళవృంతాలు కలవు. కన్నీట సరులదొంతరలు కలవు అంటూ దుఃఖంలోని సౌఖ్యాన్ని వర్ణిస్తారు. శాస్త్రిగారి భార్యావియోగం వలన కలిగేబాధని ఎంత కవితామయం చేశారో చూడండి.

నా విరులతోట పెంచికొన్నాడ నొక్క
పవడపు గులాబిమొక్క, నా ప్రణయజీవ
నమ్ము వర్షమ్ముగా ననయమ్ము కురిసి.
అల్లదిగియె నొక్క క్రూరార్క కిరణమ్ము
ఉర్వివాలి నా గులాబి సోలితూలి నన్నువీడె.

ఆధునికసాహిత్యంలో శాస్త్రిగారి భావకవిత 'ఎలతేటి చిరుపాట'. తొలిపొద్దు తెమ్మెరతోవలో పయనమై పరువెత్తు కోయిలపాట. వెలదివెన్నెలలో మబ్బుతునక. మల్లెపూతేనెసోనలపైన తూగాడు తలిరాకుదోనె.

'అన్వేషణ'లో గోపిక, వేణునాదం వినిపించే విశ్వమోహనకిశోరగాయకుని వెతుకుతూ వెళుతుంది. ఆ వేణుగానం జిలిబిలి పట్టురేకుల వెన్క త్రొటిలు మల్లియహృదయంలో దాగిన తుమ్మెదపాట. విభువీడి శుష్కించి విరహిణి సెలయేటికడుపులో నడగిన కడలిమోత. ఆమనిబాయు కోయిలగొంతులో చిక్కిన వసంతగీతి. చంద్రునికోసం వెతికే చుక్కచూపులలో చెరవడ్డ నిండు చందురునిపాట. ఎంత మనోజ్ఞమైన భావకత!

కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి వంటి పద్యకావ్యాలు తొలినాళ్ళలో వ్రాసినా, శాస్త్రిగారి మనసు పాటవైపే మొగ్గు చూపింది. పాటరచనా శిల్పమూ, ఆ చెక్కడపు పనీ, సన్నపోగారుతనమూ, ఆల్కెమీ ఆయనకు తెలిసినంతగా మరే యితర ఆధునికకవికీ తెలియలేదు. వారి సాహితీవ్యాసంగంలో పాటకే పట్టాభిషేకం. మనసు కదిలినప్పుడల్లా పాడుకున్నారు. ప్రతి చిన్నకదలికనీ పాటగా కట్టుకున్నారు. మౌని అయినతర్వాత పుంఖానుపుంఖాలు పాటలు.

'ఈ లోకం సృష్టి అంతా కలిసి ఒక అద్భుతమైన లిరిక్. మనజీవితం ఆ పాటవినడంలాంటిది.' అనేవారు. 'మాట మనిషివంటిది. నడుస్తుంది. పిలుస్తుంది. కాని పాట పక్షివంటిది. అది అంతర్లోకాల్లోకి ఎగురుకుంటూ వెళుతుంది.' ఆయన దృష్టిలో ప్రతిమాటా కీర్తనం. అది అంతరాంతరాలలోని అమృతవీణ మీటితే పలికేది. అది రాగమెరుగని వీణ. రక్తినెరుగని వీణ. గుండెనెవరో ఉండి ఉండి మ్రోగించే వీణ. ఈ అనంతత్వాన ఏచోటికాచోటు నీ ఆలయమ్మోను. నీ ఓలగమ్మోను. నానోట నీమాటు గానమయ్యేవేళ నా గుండె నీవుండి మ్రోగింపవా వీణ' అంటూ పాడుకున్నారు.

శాస్త్రిగారిలో భగవంతుడు ప్రతిష్ఠించిన 'అమృతవీణ' శృతిలో పాటలు పాడిపాడి నృత్యమాడి ఆడి ఈ లోకాన్ని గంధర్వసీమగా చేశారు. చూడండిపాటలో –

నాకేల ఒకజోలె. నాలో అమృతవీణ ఉంచి నను లెమ్మందువా?
దేవ! ఊరకే పొమ్మందువా?
పాడిపాడి నిన్ను వేడివేడి పొరలనా! ప్రతిగుండెతోడ కూడి తరలనా!
నాలుగు దిక్కులా నడిమి స్వర్లమ్మంత గంధర్వసీమగా చేయనా!
దేవ! గానసౌధమ్ముగా చేయనా'

అని తనివితీరా పాడుకున్నారు.

వారిహృదయకమలాసనం మీద భగవంతుడు కొలువుండి, తన జీవపాత్రికలో ప్రేమనింపితే ఇదిగో ఇదీపాట.

నా దుఃఖము నీ చేతుల కప్పి నా సుఖగర్వము దవ్వులకనిపి
నా యెదుట నిలిచి నా గానమును నీవే ఆలకించితే
నీ ఉదారనయనమ్ముల సుధలు నాపై చిలకరించితే
ప్రతిక్షణము నీ గుణకీర్తనము పారవశ్యమున చేయుదును.
పదములు నీవే ఇమ్ము. నీవే పాడే సుస్వరమిమ్ము.

ఆ పదాలు, స్వరాలు పరమేశుడిచ్చినవే. వాటికి సార్థక్యం చేకూర్చి తెలుగు సాహిత్యకేదారంలో పాటలపంటలు పండించారు శాస్త్రిగారు.

ఆయన పాటలనిండా మేఘాలు, విహంగాలు, తరులు, ఝరులు, విరులు, గిరులు, తెమ్మెరలు, తుమ్మెదలు, తారకలు స్వేచ్ఛాప్రతినిధులుగా విహరిస్తాయి. అన్నిటికంటే వెన్నెల తరగలై నురగలై శాస్త్రిగారి ఊహలలో ఎన్నో రూపాంతరాలు చెందింది. ఒసారి 'కైలాసమూ వంగి వెన్నెలా, పాలకడలీ మరిగి వెన్నెలా' అంటారు. ఒసారేమో 'గడపగడపకు స్వామి అడుగులచిన్నెలేమోనే వెన్నెల' అంటారు. మరోసారి 'మరిగే రాధ మనసుపైన తరకతరకలుగా వెన్నెల ఎవరుపోశారో' అని ఆశ్చర్యపోతారు.

కడిమితోపుల నడిమి బారుల – ఇసుక బయళుల మిసిమి దారుల
రాశిరాశులుగా ఎవరో పోసినారమ్మా! వెన్నెల. పోసినారమ్మా
రెల్లుపూలపానుపుపైన జల్లుజల్లులుగా ఎవరో
జల్లినారమ్మా! వెన్నెల జల్లినారమ్మా.' అని పాటకట్టారాయన.

మీరు పద్యమో పదమో ఎలాకడతారండి? అనడిగితే, 'కనపడని చెయ్యి ఏదో గడియతీస్తే వస్తుంది పాట. ఒక్కొక్కపాట అనుకోని అతిథిలాగ తలుపు తెరుచుకుని ఎదుట నిలబడుతుంది. మరొక్కొక్కపాట పుట్టలోని పాములాగ కొంతకొంత పైకి వస్తుంది. నిన్నరాత్రి మోడులాగే కనపడే పొదమీద తెల్లవారగానే నిండుగా వికసించిన కన్నెపువ్వులాగా మరోపాట గాలిలో తలూపుతూ ఉంటుంది.' అనేవారు.

శాస్త్రిగారు విజయనగరం కళాశాల విద్యార్థి. ఆ కళాశాల శతజయంతి ఉత్సవాలకు వారిని అతిథిగా రమ్మని పిలవడానికి ఆహ్వానసంఘంవారు వెళ్ళారు. వారి ఆప్యాయమైన పిలుపు తుమ్మెదై శాస్త్రిగారి మదిలో ఝుమ్మంది. ఆయనచేత పాడించింది. ఆ పిలుపు ఆయనలో కలిగించిన సంచలనానికి వారి కవితాస్పందన ఎలా సాగిందో చూడండి –

ఒక తుమ్మెదలో మదిలో ఝుమ్మంది – ఒక మంగళమంత్రం వినుమంది.
ఎందుకు ఒంటరి బ్రతుకు? పెళ్ళివిందుకు నన్నూ రమ్మంది.
గిరులు ఝరులు తెమ్మెరలు వనతరులు విరులు విహగమృగవిసరములు
తరణిచంద్ర తారాగ్రహగణములు తరలిపోవు సందడి వినుమంది
లోక కళ్యాణమందిరమున సుశ్లోక శుభవాద్యబృందమున
అనురాగవీణ ఆనందగానమాలాపించ రమ్మన్నది. ఆహ్వానమందుకొమ్మన్నది..

తన మనస్సును ఎన్నడో ఎన్నడో సోకిన ప్రతిసౌందర్యఖండాన్నీ తనహృదయాన్ని ఎన్నడో ఎన్నడో పలికించిన ప్రతి ప్రేమశకలాన్నీ ఎక్క డెక్క డెక్కడికో పరుగెత్తుకుని వెళ్ళి వెళ్ళి ఏరిఏరి తెచ్చుకుని, అన్నిటినీ కలిపి కలిపి 'ఊర్వశి' సృష్టించుకున్నారు శాస్త్రిగారు. ఊర్వశి వారి ఊహాప్రేయసి. 'ఆమె ఎప్పటికీ ఎప్పటికీ అందకుండా పద్నాలుగులోకాల చివర ఏదో ప్రవాసినిలాగ, ఏదో యోగినిలాగ, ఏదో పూర్ణిమలాగ, ఏదోఏదోలాగ కనిపించింది ఊర్వశి. ఆమె కన్నులలో అనంతాంబరపు నీలినీడలు చూశారాయన. ఆ కన్నులు ఏదో అపూర్వ మధురరక్తి స్ఫురియించు అర్థమ్ముగాని భావగీతమ్ములుగా పాడుకున్నారు. విషంతో అమృతంతో చీకటితో వెన్నెలతో కలిసి ఊర్వశి తొలిప్రేయసి. తొలివియోగిని.

తొలివియోగిని నేనె తొలిప్రేయసిని నేనె
ఆనాటికీనాటికేను నీదాననే.
వాన చినుకుగ సొగసి వలపుచూపుగ నెగసి
పడిపోవుదును నేనె పరుగులిడుదును నేనె.
హాలాహలానలమె అమృతశీతల రసమె
తోడబుట్టువులు నాకు తోడునీడలు నాకు.
ఇది వారి అపూర్వసృష్టి ఊర్వశి స్వగతం.

మొదట శాస్త్రిగారికి లోకం ఎంత ఇష్టమో అంత అందకుండా దూరంగా ఉండేవారు. క్రమంగా కొంతకాలానికి తమ లోకాతీత కవితాగాంధర్వలోకంనుండి ప్రజల్లోకి తొంగిచూడడం ప్రారంభించారు. లోకంలోని ఎత్తులూ పల్లాలూ, విసుగులూ విలాసాలూ, వలపులూ వగపులూ, అందాలూ అహంకారాలూ ఆయన్ని ఎలుగెత్తి పిలిచాయి. అన్నిటికీ ఆయన బదులు పలికారు. ఆ పలుకులోనుండి ఒక మానవతావాది తొంగిచూస్తారు. 'నేను మానవతావాదిని. వట్టి హృదయవాదిని' అంటుండేవారాయన. అందుకే పద్మరాజుగారుచెప్పినట్టు వారువ్రాసిన ప్రతిగేయంలోను గుండె పలుకుతుంది. విరాట్స్వరూపందాల్చిన మనిషిగుండె. ప్రతి మనిషినీ ప్రేమాతిథిగా ఆరాధించమనే మానవతావాదం ఈ గేయంలో ఎంత బాగా ధ్వనించబడింది!

నేటినుండి ఏనాటికీ వీటి తలుపుమూయుకు.
కోటిమంది వచ్చినా చోటున్నది లోన.
ప్రతిరోజూ వత్సరాది ప్రతిమనిషీ ప్రేమాతిథి
వచ్చిన అతిథినిమాత్రం ఎచటికీ పోనీయకు.
చెదరనీకు పెదవులపై చిరునవ్వుల స్వాగతం
ఆరనీకు కనుచూపుల ఆనందపుటాహ్వానం.'

శాస్త్రిగారికి పల్లెటూరంటే ప్రాణం. పల్లె ప్రశాంతతని తనివితీరా పాడుకున్నారు. 'కలదొక పల్లె. అది ఏదైతేనేం? తెలుగునాట అది యాడుంటేనేం. ' అంటూ. పల్లె తల్లిలాంటిది. పల్లెలో మనిషికీ మనిషికీ, చెట్టుకీ పిట్టకీ చేనుకీ గట్టి చుట్టరికం ఉంటుంది అనేవారు. కాలవ ఒడ్డున ఒరిగి నీడ చూసుకునేదో, చేల నడుమ పడుచులాగ చేయెత్తి పిలిచేదో, తోటవెనక కాస్తకాస్త తొంగిచూసేదో... ఎంత తీయగా ఉంటుంది. పల్లె. అక్కడ మనల్ని తోట పిలుస్తుంది. తోపు పిలుస్తుంది.

"కళ్ళుకళ్ళూ కలిసి నడుమను కలువరేకుల దండలల్లూ
అల్లి అల్లీ మొగ్గతొడిగీ ఝల్లుమని ఊగే నొడళ్ళు"
"తోట పిలిచే తోపు పిలిచే ఏటితరగల పాటపిలిచే
ఏటికడనో తోటమొగనో ఎదురుపడితే పడుచులు
చెదరి లోబడవా మనసులు"

అంటూ పల్లె అందాలకు పరవశించారు.

శాస్త్రిగారూ! మీ గొప్పరచన ఏదీ? అనడిగితే 'ఈ పయనపు తెరువుమీద ఒకసారి ఆగి, వెనుదిరిగి, కనువిరిసి చూసి, ఊర్వశిలో చివరిపద్యం తన గొప్పరచనగా వివరించారు.

ప్రియతమా! దాసి అక్షయప్రేమ సేవ
కీ లతాంతాల మొత్తాలు చాలునోయి
నింగిమూలవె నీలి పందిళ్ళువైచి
ఎంత తెలిమల్లెతోట వేయించినావు?
అని ఊర్వశి అంటే దానికి సమాధానంగా శాస్త్రిగారి గొప్ప పద్యం –

విడని వాసన పదములు విరులె అయ్యె
అననమ్మన అశ్రులే ఆరవయ్యె
నిలిచినాడ నేటికికూడ తొలివసంత
కాలపు ప్రభాత తరుణ వృక్షమ్ము కరణి.

అవును. శాస్త్రిగారు తెలుగుసాహిత్యం ఉన్నంతకాలమూ ఊర్వశికోసం ఎదురుచూస్తూ 'తొలివసంతకాలపు ప్రభాత తరుణ వృక్షమ్ము కరణి' నిలిచే ఉంటారు.

దేశభక్తి గీతాలలో శాస్త్రిగారి చెక్కడపుపని సమాసాలతో అతి లోకోత్తరంగా అమరింది. 'జయజయజయ ప్రియభారత జనయిత్రీ దివ్యధాత్రి' గేయంలో 'జయ దిశాంత గత శకుంత దివ్యగాన పరితోషణ, జయగాయక వైతాళిక గళ విశాల పథవిహారిణి' వంటి సమాసాలు అపూర్వాలు. 'అదిగదిగో స్వాతంత్ర్యరథం' పాటలో 'శీతధరాధర సేత్వంతర నరనారులతో స్వాతంత్ర్యరథం – భారత భూ పతనాభ్యుదయమ్ముల పడిలేచే స్వాతంత్ర్యరథం' వంటి సమాసాలు రథాన్ని పరుగెత్తించే తీరు అద్భుతం. ప్రతిపదాన్నీ ఆఘ్రాణించి ఎక్కడ ఎంత పరిమళం గల పదం అవసరమో ఆచితూచి ప్రయోగిస్తారాయన. ఆ పదాలకలయికలోనే సంగీతం. ఆయన మాటల్లోనే చెప్పాలంటే 'కవిత్వానికి పదాలకన్నా కూడా వాటి కలయికవల్లా కూర్పువల్లా జనించే గానంవంటిది మరీ అవసరం.'

శాస్త్రిగారికి పిలుపంటే గొప్ప ఇష్టం. పిలుపు వినబడగానే ఉలికిపడిలేచి పిలుపుస్వభావాన్ని పాడుకున్నారు 'ఎక్కడనుండో ఆ పిలుపు' అని. మనసు మనసుపై ఒదిగీ ఒదిగీ మధుర రహస్యం ఊదినట్టుండేది ఆ పిలుపు. అలసినపుడు కాస్త సేదదీరితే పిలుపు వినబడేది. ఆ పిలుపు ఆయనను నిలువనిచ్చేదికాదు. అలా అని పిలుపు వినబడకపోతే అడుగు ముందుకూ పడేది కాదు. ఆ పిలుపు వెంటబడి ఒకటే నడక. జాతర తెమలదు. కృష్ణరజని తెలవారదు. వారి జీవనానికి ఈ గీతం ఎంత సన్నిహితం!

ఎపుడు పిలుపు వినబడదో అపుడు అడుగుపడదు
ఎచటికో పయనమెరుగక ఎందుకో వైనమందక
చిరిగిన ఈ జోలెలో వరమేదీ అగపడదు.
బిగిసి ఏకతార గొంతు పెగలనే పెగలదు
అపుడేదో మసులోన అదే తపన తపన.

ఓ సారి శాస్త్రిగారు తిరుమల అన్నమాచార్య ఉత్సవాలలో ముఖ్య అతిథి. ఆయన ప్రసంగం ఇలా సాగుతుంది. "నాకు ఈ తిరుమలకు మరోవిధాన రావాలని ఉంది. ఈ సారి వచ్చినాపుడు ఆ సమయాన కృష్ణరజని అంచులలో బంగారురేఖలు పాకుతూ ఉండాలి. నేను ఏడుకొండలూ మెట్టెక్కిసాగాలి. స్వామికొలువులో ఒకమూల ఒదిగి నిలబడాలి. తీరా ప్రభువు వీక్షణం నాపై రవంత నిలిచాక నాకు భయం, బిడియం రాకుండా ఉండాలి. నీవు నాకోసం ఏం తెచ్చావు? అని నా ప్రభువు నావైపు చేయిచాపాలి. రంగురంగుల ధూళితో శబలమైన నాజోలెలోని బరువులు ఆయన పాదాలముందు కుమ్మరించబోవాలి. అప్పుడు ప్రభువు అనుజ్ఞ ఇవ్వాలి. నాకు గొంతు పూర్తిగా రావాలి. నా స్వామిపై ఒక్క ప్రభాతమంగళగీతం పాడాలి.

నీ ఇంటికి పిలువకు నను లోనికి రమ్మనకు
రేయని వినువీధిని పడిపోయే ఏకాకిననీ నీ ఇంటికి పిలుపా
దారి వెంట కలవేవో సారెసారెకేరుకుంటు
ఏరెరుగనిపాట ఏకతారపైన మీటుకుంటు
పోయేవానిని వీణ్ణి నీ ఇంటికి పిలువకు.
తలుపుతీసి పిలిచినటుల తల ఊపకు నన్నాపకు
అలవిగాని మమతలు నాయెడచూపకు
నిలువరాదు కృష్ణరజని. తెలవారగనే
స్వామికొలువున మంగళ కలగీతిక పాడవలయు.
నీ ఇంటికి పిలువకు నను లోనికి రమ్మనకు.'

ఆ పిలుపు రానే వచ్చింది. తన తొలినివాసమైన సుషమా సుధాగాన మంజువాటికి తరలిరమ్మని ఆ పిలుపు తొందరచేసింది. దిగిరాను దిగిరాను దివినుండి భువికి అని మారాం చేసిన మహాకవి భువినుంచి దివికి పాడుకుంటూ రెక్కలు తొడుక్కుని ఎగిరి వెళ్ళిపోయారు.

తెలుగు వారి నిలువుటద్దం బద్దలైంది. కాని ప్రతి శకలంలోను ప్రతిబింబాలై తెలుగుసాహిత్యంనిండా శాస్త్రిగారి గీతాలు మనల్ని పలికిస్తూనే ఉంటాయి. పలకరిస్తూనే ఉంటాయి.

శూన్యమౌ మోడు మాకును చూచి, యొక్క
కోకిలమ్మ కోయని యేడ్చె గొంతునెత్తి
మాకొరకు దారిబోయెడు మందపవను
డొకడు జాలిగ నొక్క నిట్టూర్పు విడిచె.

.......శుభం.....

## "తొలకరి"

*గగనాల గంధాలు అవనికే అందించి*
*తొలకరిని చిలికించె నా మొయిలుభామిని*
*నవపల్లవపుసీమ మేలుపల్లకీగాగ*
*మెరుపు వధువై మెరిసె మేటి మాగాణి*
*స్వరసగాంధారాల గమకాలు పలికించి*
*యేటికిన్నెర తీగ మీటె తెమ్మెరలు*
*పూవుపూవున చేరి పులకింతలే రేపె*
*పలకరింతకుబోవు సదరు తుమ్మెదలు*
*వేయికన్నులపురిని వేడ్కగా సవరించి*
*నర్తించె గోముగా యీ నెమలి నెచ్చెలి*
*నునుసిగ్గు పడగెత్తి నిండార కాంతులతో*
*పండగే చేసింది సురరాటి ధనువు*
*కర్షకుల కన్నుల్లో కదిలేటి హర్షమై...*
*కరిగి బ్రహ్మాండంబు కురిసెనిల వర్షమై....*
*ఘల్లుఘల్లున మ్రోగు చిరు ఝల్లు మువ్వలు...*
*చిగురాకు జలతారు చిరుగాలి చిందులు...*
*రాగరంజిత జగతి రసఝురులు పారె....*
*భావపల్లవ రసిక యుల్లములు పాడె.....*

–రామభద్ర డొక్క
Smyrna, GA

క్రొత్త శీర్షిక

## సమస్యాపూరణం

నిర్వహణ – శేషం సుప్రసన్నాచార్యులు

Sirpur-Kagaznagar, AP

(ఈ శీర్షికలో ప్రతినెలా కొన్ని సమస్యలు యివ్వబడుతాయి. ఎవరైనా ఈ సమస్యలను పద్యరూపంగా పూరించవచ్చును. పూరించిన సమస్యలను పై సంచికలో ప్రచురింపబడుతాయి. సమస్యలను కూడా ఎవరైనా పంపవచ్చును. సమస్యల యితివృత్తంలో తుది నిర్ణయం సంపాదకులదే. పాఠకులు పూరించడానికి రెండు నెలలు గడువిస్తున్నాము.)

సమస్య 2 : అమెరికాలో ఆంధ్రులు ఆప్తులైరి.

సమస్య 3 : కన్నులు నాల్గుగల్గి దశకంధరుడేగెను శాంతిదూతయై.

<u>సమస్య 1: వానదేవుడు కరుణించి వార్ధి జొచ్చె – పూరణ.</u>

తేటగీతి:
హోరు హోరున వానల్లు, వరదలొచ్చె,
చిమ్మచీకటి రేబవలొక్క రీతి
నీటమునిగెను దివిసీమ, తుట్టతుదకు
<u>వానదేవుడు కరుణించి వార్ధిజొచ్చె.</u>

(1977లో వచ్చిన తుఫాను, ఉప్పెనలను పద్యంలో చిత్రించే ప్రయత్నం జరిగింది. అప్పుడు కృష్ణాజిల్లాలోని దివిసీమలో రేగిన అలజడి అంతా యింతాకాదు. తీవ్రనష్టం సంభవించినప్పటికీ, చివరికి అంతా సద్దుమణిగి వాన తగ్గుముఖం పట్టిందని చెప్పే తాపత్రయం.. యతిమైత్రి విషయం తప్ప మిగిలిన గణవిభజనలో తేటగీతి లక్షణాలు కుదిరేలా చూడడం జరిగింది...)

–రామభద్ర మరియు ఫణికుమార్ డొక్కా
Smyrna, GA

**గతంలో పూరింపబడిన కొన్ని దత్తపదులు.**

**<u>ఒనిడా,,డయనోరా,ఆస్కార్, ఆప్టానికా (టీవీలు) నుపయోగించి భారతార్థంలో</u>**

<u>ఒనిడా</u> నినుజూచి భీతిగల్గెను యుద్ధోద్యమ ప్రక్రియన్
హానిన్ గూర్చెడు నీ కుమారుండ<u>యు, నోరా</u>రంగ వాక్రుత్తునీ
కానందంబు ఘటింపు యుద్ధమున <u>కాస్కార</u>ము లేకున్నచో
నేనా దాని <u>నాపటానికా</u> నిర్దానింపంగ కౌరవా!।

– శతావధాని మాడుగుల నాగఫణిశర్మ
Hyderabad, IN

---

1. A hole in the ground through which lava erupts. 2. Named after the roman fire god Vulcan. 3. Active, Dormant and Extinct. 4. Jupitar's moon Io. 5. The one who studies volcanoes. 6. Mantle. 7. Magma. 8. Because the seven major plates are in motion. 9. Pacific, North American, South American, African, Eurasia, Indian-Australian and Antarctic plate. 10. Alasaka, 80. 11. U.S.A. ( 157), Former USSR( 141), Indonesia (127) and Japan ( 77). 12. Mount St. Helens in Washington State and Kilavea in Hawaii. 13. Kilavea. 14. Mount Vesuvius.15. Mount Pinnatubo in Philippines, 1991. 16. Benjamin Franklin. 17. Ol Doinyo Lengai in Africa.18. Pele. 19. A narrow chain that circles pacific where most active volcanoes lie. 20. Igneeus rock is a mixture of magma with different minarals.

## జగజ్జనని

మనుజ ప్రజావర్గమునకు కీడొనరించు
దుష్ట రాక్షసుల నెత్తురులు ద్రావి
పెల్లుపెల్లుగ తల్లడిల్లు ముల్లోకాల
వారిని ప్రేమతో ఊరడించి
ముదముతో చేరి సంపూజించు సజ్జనా
వళికి కొండంత సంబరము గూర్చి
నీవె దిక్కని మ్రొక్కి నిన్నాశ్రయించిన
జనులకు చిత్త ప్రశాంతి నొసగి

అమ్మలకు అమ్మవై ముగ్గురమ్మలకును
అమ్మవైయున్న కనకదుర్గమ్మ తల్లి!
ఆభయమిచ్చి ఈ లోకమ్ము నాదుకొనగ
వేడుకొనుచుంటి నిన్ను ఈ నాడు నేను.

## దీపభామిని

దారిద్ర్యతిమిలోన తడియు లోకాలలో
రతనాల దీపాల రాశి నిల్పి
జాడ్యాంధకారాన జంకు దేశాలలో
చైతన్యదీపాల జయము చేర్చి
శోక తమిస్రాన స్రుక్కు డెందాలలో
సంతోష దీపాల సరణి తీర్చి
నైరాశ్య నిశి బడి నలుగు జాతులలోన
చెలిమి ద్రిశా దీపములను గూర్చి

ఉగ్రవాదంపు చీకటి ఉరుల చిక్కి
తల్లడిల్లు భూభాగ ప్రాంతములలోన
శాంతిదీపాలు వెలిగించి సాగుమమ్మ
దీపభామినీ! లోక సంతాపశమని!!

–కల్వకుంట రఘునాథాచార్యులు
Tadagonda, AP

## సంతోషపు సవ్వడి

*వెండి తారల వెల్లువ*
*చేరే ఆశల పల్లవా?*
*మీటె తలపుల వీణ*
*కోరె నవ్వుల వాన*
*మదిన కదలాడె మధురభావన*
*దివినుండి జాలువారె దైవదీవెన*
*మనసున మల్లెల మధురిమలతొ*
*మనోహరుని మదిని మలచి*
*హరివిల్లు వర్ణాల వన్నెలను దాచి*
*పండువెన్నెల పరిమళాలు పరచి*
*వసివాడని విరులవింత*
*కదలాడగ మదినంత*
*చిరునవ్వుల చూపులచెంత*
*తొలిసొగసుల చేరువ కోరినంత*
*తొలినాటి వధువులో వింతైన వరవడి*
*చెలికాని మోమున సంతోషపు సవ్వడి.*

*–రమ్య*
Stanhope, NJ

## నిశ్శబ్దంలో శబ్దం

*ప్రాతఃకాలం నిశ్శబ్దం*
*ధ్యానానికి ఉత్తమసమయం*
*వేళల్లో వేకువకాలం*
*ధన్యులుపయోగించే కాలం.*
*మూలాధారం భ్రమరవిహారం*
*స్వాధిష్ఠానం వేణూనాదం*
*మణిపూరం వీణానాదం*
*అన్నహత గుడిగంటల మ్రోత*
*విశుద్ధచక్రం జలధారా శబ్దం*
*ఆజ్ఞచకం ఆరవచక్రం*
*సాగరతరంగాల శబ్దం*
*శ్రవణానందం ప్రణవనాదం*
*ప్రణవనాదమే ఒంకారనాదం*
*అదియే నిశ్సబ్దంలో శబ్దం.*

–డా|| సుదర్శన్ రాజ్
Toronto, Canada



Mr. Ramakanta Rao, Son of our well-wishers and life members Dr. P.S. Rao & Lakshmi Rao of West Nyack, NY married Dr. Ramya, daughter of Rajaram & Saroja Kovela of Hyderabad on October 8, 1995 at Sri Venkateswar Temple, Bridgewater, NJ under vedic rites. A reception held at Akbar Restaurant, Edison, NJ was very well attended.

Ramakant, was a trustee of TFAS and was actively involved in many youth social programs while at St. Louis, MO. He also conducted many youth discussion groups, including the first and second TANA pageants. Dr. P.S. Rao and Lakshmi Rao are well-known couple who have been associating with and conducting many Telugu Cultural events in Tri-State area. They are the founder-members of St. Louis Telugu Association. They are regular contributors to Telugu Jyothi. Ramya writes Telugu Poetry and her poems are published in Telugu Jyothi. She had her medical education in Ukraine. **TFAS wishes the newly married couple a happy and prosperous future.**

**F95107203:** Brother and sister invite alliance form non-smoking, non-Bhardwaja Telugu Brahmin professionals for their fair, beautiful sister, 25, 5'4", brought up in Delhi (BS, Home Science, M.S.W)and currently working in Hyderabad. Please call (603) 999-9305.

**F95107303:** Uncle seeks alliance from professional brahmin boys for his niece, 22 yrs, 5'3", working in Hyderabad as a computer programmer/operator. Good looking, well versed in house hold chores. Please w.r.to the following address.

**M95095503:** Brother invites matrimonial correspondence from Telugu Brahmin Girls for groom, 29 yrs, 5'6", news paper reporter for a Fortune 200 group. Call (609) 27-5191 for more details.

**M95105603:** Mother, seeking alliance for her Ph.D. Engr. son (32) well settled from highly qualified, professional, good looking South Indian Vegetarian Female. Please reply with the photo for the following address.

**M95125701:** Sister invites correspondence for 26yrs. 6' tall and handsome, MS Comp. Sc. Engr brother working in Texas from professional Telugu, Brahmin, Non-Bharadwajasa gotra, tall and good looking girls. Pl. Cl. (516) 689-8927 or send biodata to 22 Hillside Rd. Stonybrook, NY 11790.

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**




(న్యూజెర్సీ కార్టూను పోటీలలో బహుమతి పొందినది)

## వాణిశ్రీ కవితలు

(ప్రముఖ చలనచిత్ర అభినేత్రి
వాణిశ్రీగారి స్వీయకవితలు
'తెలుగుజ్యోతి'కి ప్రత్యేకం)

8

తాదాత్మ్యంలేని ధ్యానం–దృశ్యం
ఉపాసనా వ్యర్థం
"నేను" ను మరచిపోతేనే
నీకు సత్యం కనిపిస్తుంది.

9

నీవనే కెమెరాకు
అహంకారం మూత
మూత తీస్తేనే చిత్రం
"నేను" తీసేస్తే నీవే అనంత విశ్వం

10

"అదే" "నేను" అనుకోని
నేను – అది – కావాలి
అప్పుడే అవధిలేని
అనిర్వచనీయానందం.

– వాణిశ్రీ
**Madras, India**

## ప్రేమహస్తాలు

తెల్లవారటం
చీకటిపడటం
కళ్ళముందు కదలి
పోయే ఘడియలు
కొండమీది రాళ్ళలా
దొర్లిపోయే రోజులు
కష్టసుఖాలు
ఉదయాస్తమయాలు
నిరాశపొదలు
ఈ తడిలేని ఎదలు
కదలిపోయే చీకటివెలుగులు
కరగిపోయే కర్పూరాలు
వేరయ్యే దారులు
విడిపోయే పట్టాలు
ముగిసిపోయిన గతం
నమ్మలేని నిజం
జీవితం అంచున
తిరిగిచూస్తె
ఊహకందని వాస్తవాలు
రాలిపోయిన నేస్తాలు
అందుకోలేని ప్రేమహస్తాలు.

-సునీత
*Hyderabad, AP*

(న్యూజెర్సీ కార్టూను పోటీలలో బహుమతి పొందినది)




**Domestic Help Needed**

**Live out/Live in Baby Sitter, preferably vegetarian, for a South Indian Family to take care of months' baby in Morristown, NJ. Please call (201) 539-6473 (Home); (609) 951-2567 (Work).**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

__________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH __________

ADDRESS: __________ No. Street

__________ City State/Zip Code

PHONE: __________ Home Office

OCCUPATION: __________ Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:__________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:__________
Address:__________

City/State/Zip Code__________



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

| | | |
|---|---|---|
| Mon. – Fri. | : | 10 am - 6 pm |
| Saturday | : | 10 am - 2 pm |

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents